మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపో తున్నది. తాగే నీటిలోకల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ,చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇది అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగా మారుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు,అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి,కల్తీకి అవిభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఏదో మూడో కంటికి తెలియకుండా జరగడంలేదు. బహిరంగ వ్యాపారమే.యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను కూడా అమ్ముతున్నారు. స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు వచ్చాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అధికశాతం కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాలమండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం సాంపుల్స్ లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని నిలదీసింది. ఈ దురాగతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు ఉన్నాయి. యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా దాదాపు ముప్పైశాతంలోటు ఉన్నట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. రాబోయే వేసవిలో ఈలోటు మరింత పెరిగే అవకాశం ఉంది. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది.బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలుచేస్తే భారీ ఎత్తున కల్తీ జరిగినట్లు వెలుగుచూసింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. గతవారంలో కూడా కల్తీపాలు పట్టుబడ్డాయి. గతంలో ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారుచేసిన పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాలనుంచి వచ్చే పాల అమ్మకందారులు ఎక్కడపడితే అక్కడ ఏనీళ్ల అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను కోట్లాది రూపాయల వ్యయంతో సరఫరాచేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక దేశంలో 80 శాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు.గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు,నగరాల నుంచి గ్రామాలకు పాల పాకెట్లు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరకు చేరుకున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణుల పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాలఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ ఆ దారిలో పాలకులు అడుగులు వేయలేకపోతున్నారు. ఎన్నో పథకాలు చేపడుతున్నా మరెన్నో సబ్సిడీలు ఇస్తున్నా అవి ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పశువులను మేపు కునేందుకు బీడుభూములు కరవైపోయాయి. ఫలితంగా దాణానో, గడ్డో కొనివేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అది ఆ రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ఫలితంగా సన్న,చిన్నకారు రైతుల్లో అధికశాతం పాడిపరిశ్రమకు మంగళం పాడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు క్షేత్ర స్థాయిలో నెలకొన్నవాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగా పాలఉత్పత్తిని పెంచేందుకు రైతులకు చేయూతనిస్తే తప్పసమస్య తీరే అవకాశాలు కన్పించడం లేదు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం పెరిగి అది పూడ్చేందుకు కల్తీపాలు విస్తరించి ప్రజారోగ్యాన్ని కాటువేయక తప్పదు.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# 'మత్తు రాబడి' కోసం భద్రతకు నీళ్లు!

**మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగాపెంచుతున్నది.ఎలాగో మద్యనిషేధాన్ని అమలుచేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతి ఇస్తున్నారు. రహదారులవెంట ఉన్న మద్యంషాపులు వాహన డ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యంద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాలకులు గుర్తించడంలేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కలోకి తీసుకోవడంలేదు.ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి.**

దామెర్ల సాయిబాబ

దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే ది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతు న్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలుపోతాయోనన్న భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.అన్నెం,పున్నెం ఎరుగనివేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరుకాదు ఒకరోజు కాదు, రెండు రోజులు కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే 2001 నుంచి 2020 వరకు 96 లక్షల 62 వేల రోడ్డుప్రమాదాలు చోటుచేసుకుంటే 23లక్షల 25వేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లలో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో 29వేల ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలిన వారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీనష్టం జరుగుతున్నది. దేశంలో 2019 లో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు భాష్ ఇండియా అధ్యయనంలో వెల్లడైంది. ఇది దేశ జిడిపిలో 1.3శాతమని పేర్కొన్నారు.ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. గతవారంలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ చౌరస్తాలో జరిగిన ప్రమాదంలో ఏకంగా ఆరుగురు అక్కడికక్కడే మరణించగా మరో నలుగురు తీవ్రంగా గాయపడిఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంతకుముం దు నల్గొండ జిల్లాలో దట్టంగా కమ్ముకున్న పొగమంచు కారణంగా జరిగిన పలు ప్రమాదాల్లో ఒకేరోజు ఆరుగురుపైగా మరణించారు. వికారాబాద్ పరిసరప్రాంతాల్లో జరిగిన ప్రమాదంలో మంచు కారణంగా దారి కన్పించక ఏకంగా కారు చెరువులోకి దూసుకు వెళ్లింది. అందులో ఉన్న ముగ్గురిలో ఒకరు మృతిచెందగా మరొకరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. మితిమీరిన వేగంతోపాటు మద్యంమత్తులో కూడా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.గత నెలలోజరిగిన ప్రమాదాల్లో మొత్తం కుటుంబమే తుడుచుపెట్టుకుపోయింది. కొన్నిసార్లు కారు వేగం 120 కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లురక్తసిక్తం అవుతున్నాయి.అసలు పోలీసు రికార్డుల్లోకి రాని మరణాలు ఎన్నిఉన్నాయో చెప్పలేం. ఈ చనిపోయిన వారిలో అధికశాతం 18ఏళ్ల నుంచి 30యేళ్ల వయసు ఉన్నవారే.సంపాదన చేస్తున్న భర్తో, కుమార్తో, చేతికి అంది వస్తున్న కుమారులను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలుకాదు.దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి పరిస్థితి ఎలాఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటుంటే ద్రవించనిహృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వంద, రెండువందల మంది అసువులు బాస్తే భూమి ఆకాశం దద్దరిల్లేటట్లు కేకలు వేసే నాయకులు ఈప్రమాదాల్లో ఇంతపెద్ద ఎత్తున మరణించిన, మరణిస్తున్న వారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం.ప్రకృతి బీభత్సానికి గురవుతున్నవారిని ఆదుకోవద్దని చెప్పడంలేదు.ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాది మంది రోడ్డు ప్రమాదంలో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియందికాదు.ప్రముఖులు ఎవ రైనా చనిపోయినప్పుడు పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడుప్రమాదాలను నివారిస్తామని బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆతర్వాత మరిచిపోవడం సంప్రదాయంగా మారింది. విజయవాడలో రోడ్డు ప్రమాదంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ముఖ్య కార్యదర్శి రాఘవేంద్రరావు మరణించినప్పుడు దాదాపురాష్ట్ర యంత్రాంగమంతా విజయవాడకు తరలివెళ్లింది. సమీక్షలు, సమావేశాలు చేశారు. అక్కడ నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది. రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులు, చేర్పులతో మరింత పటిష్టంగా పర్యవేక్షించేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. రాష్ట్ర విభజన తర్వాత ఇద్దరు అధికారులను నియమిస్తున్నా పనిచేయకుండా కేవలం సంతకం పెట్టివెళ్లే పరిస్థితి కల్పించారు. కొన్నిసార్లు అయితే క్యాంప్‌క్లర్క్‌ను కూడా ఇవ్వకుండా మూలన కూర్చోబెట్టారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారనేందుకు ఇదొకప్రత్యక్ష ఉదాహరణ. తమకు నచ్చని, తమ మాటవినని అధికారులకు పనిష్మెంట్‌గా ఈ పోస్టుల్లో కూర్చోబెడుతున్నారు. సమర్థులుగా పేరుతెచ్చుకున్న ఎందరో అధికారులు రాష్ట్రాల్లో అధికారంలో పార్టీమార్పులు జరగగానే అలాంటి పోస్టులకు బదలీ చేస్తున్నారు.అధికారాలు ఉండవు. సిబ్బంది ఉండదు. అవసరం మేరకు వాహనాలు లేవు. అసలు అలాంటి విభాగం ఉందని కూడా తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. రోడ్ సేఫ్టీ ఆథారిటీ ప్రమాదాల నివారణకు ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క చర్య తీసుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రిగా రోశయ్య పదవీబాధ్యతలు సేకరించిన తర్వాత ఈ విషయంపై కొంత దృష్టి సారించారు.సచివాలయం ఇందుకు సంబంధించిన అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేశారు. కొన్ని ప్రతిపాదనలు కూడా వచ్చాయి. కానీ ఎవరికి వారు తమ అధికారాలకు ప్రధానంగా ఆదాయాలకు గండిపడుతుందేమోనన్నట్లుగా వ్యవహరించి ఎలాంటినిర్ణయాలు తీసుకోకుండా సమావేశాలను వాయిదా వేయించగలిగారు.కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్నోసార్లు ప్రయత్నాలు చేసింది. 2005లో కేంద్ర కేబినెట్ కమిటీ సూచన మేరకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశంపై ఎస్.సుందరం నేతృత్వంలో కమిటీని నియమించింది.దేశవ్యాప్తంగా ప్రమాదాలను సమగ్ర అధ్యయనం చేసిన కమిటీ 2007లో ఒక నివేదికను సమర్పించింది.ఆనాడే ఎనభైశాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడంద్వారా జరుగుతున్నాయని ఆ నివేదికలో పేర్కొంది. చాలామంది డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు తెలియడం లేదని, కొన్ని రాష్ట్రాల్లో డ్రైవింగ్ లైసెన్సుజారీ ఒక పెద్ద ప్రహసనంగా మారిందని కనీసం సంతకం చేయలేని వారు లైసెన్సులు పొందుతున్నారని ఆ నివేదికలో వెల్లడించింది.ఆ తర్వాత కూడా ఎన్నోకమిటీలు వచ్చాయి. చట్టాల్లో కూడా కొన్నిమార్పులు చేశారు. నిబంధనలను రూపొందించారు. భారీగా జరిమానాలు వేస్తున్నారు. అయినా అవేమీ ఈ ప్రమాదాలను ఆపలేకపోతున్నాయి.చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. వీటన్నింటి కంటే మించి మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగా పెంచుతున్నది. ఎలాగో మద్యనిషేధాన్ని అమలుచేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతి ఇస్తున్నారు. రహదారుల వెంట ఉన్న మద్యంషాపులు వాహనడ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యంద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాల కులు గుర్తించడంలేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కలోకి తీసుకోవ డం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. లక్షల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులు ఈడుస్తున్నారు. ప్రమాదాల్లో మృతిచెందిన వారి శవాలను తీసుకువెళ్లి కుటుంబ సభ్యులు కడసారి చూసుకునే అవకాశం కల్పించడానికి ఆర్థికస్తోమత లేక సంఘటనా స్థలంలోనే ఖననం చేసి వెళ్తున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాలు నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లాగా మరణాలకు కారణమైన వాహనచోదకులు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి. ●

## ఒక్క మాట

# పరిశోధన పత్రాలలో నైతికత తగ్గుతున్నదా!

డా.యం.సురేష్

దేశంలో తొంభైశాతం పైగా అకడమిక్ ప్రచురణలు తస్కరించబడినవి, నాసిరకంగా ఉండడం, వీటిపైనయూజిసి, ఎఐసిటిఐ, ఎన్ఎంసి సంస్థల నియంత్రణ లేకపోవడం వల్ల బ్రోకర్లకు, నకిలీ ప్రచురణ సంస్థలు దొంగ ప్రచురణలు అంతు లేకుండాపోయింది. స్కోపస్ ఇండెక్స్ చేసిన జర్నల్స్‌లో నాసిరకం కల్పిత పరిశోధనా పత్రాలను అనైతికంగా ప్రచురించడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లిషింగ్ సిస్టమ్ సమగ్రతను దెబ్బతీస్తాయి. శాస్త్రీయ పరిశోధన ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీస్తాయి. పరిశోధకులు సంస్థల విశ్వసనీయతకు దీర్ఘకాలిక పరిణామాలను కలిగిస్తాయి. ఈసమస్య భారతదేశంలో మాత్రమే కాదు. ప్రపంచ వ్యాప్తంగా గమనించబడింది. ఎందుకంటే దోపిడీ ప్రచురణ పద్ధతులు సమాజంలో సవాల్‌గా మారాయి. నకిలీ వెబ్‌సైట్‌ల సృష్టి, రచయితల విక్రయం మధ్యవర్తుల ప్రమేయం, దోపిడీ ప్రచురణ పద్ధతులకు సంబంధించిన పెద్ద తలనొప్పిగా మారింది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లి షింగ్ నాణ్యత, విశ్వసనీయతను రాజీ చేయడమే కాకుండా డబ్బు కోసం పరిశోధకులను దోపిడీ చేస్తాయి. చట్టబద్ధమైన జర్నల్స్ అనుకరించే నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించడం మోస పూరిత పద్ధతి. పరిశోధకులు తమ పనిని తెలియకుండానే ఈ మోసపూరిత ప్లాట్‌ఫారమ్‌లకు సమర్పించవచ్చు. కంటెంట్ సరైన ఆపాదింపు లేకుండా ఉపయోగించబడవచ్చు. ఇది పరిశోధనను బలహీనపరచడమే కాకుండా నైతిక చట్టపరమైన సమస్యలకు కూడా దారితీస్తుంది. నిజమైన పరిశోధన విలువ తగ్గించబడవచ్చు. అకడమిక్ జర్నల్స్ విశ్వసనీయత తీవ్రంగా ప్రభావితమవుతుంది. క్లయింట్‌ల తరపున మొత్తం పరిశోధనా పత్రాలను రూపొందించడానికి ఘోస్ట్‌రైటర్‌లను ఉపయోగించడం ఒక రకమైన విద్యాపరమైన దుష్ప్రవర్తన. ఇది పరిశోధనలో రచయిత, పారదర్శకత జవాబుదారీ సూత్రాలను బలహీనపరుస్తుంది.వ్యక్తులు,రచయితలు జర్నల్స్ మధ్య మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు. డబ్బుకోసం పేపర్ ప్రచురణను సులభతరం చేస్తారు.దోపిడీ ప్రచురణ పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తారు. ఈ మధ్యవర్తిత్వం తరచుగా పరిశోధకు



లను దోపిడీ చేసే ప్రచురించిన కంటెంట్ నాణ్యతను దెబ్బతీసే ఆర్థిక లావాదేవీలను కలిగి ఉంటుంది. పిల్లలు కలగని వారికి అద్దె గర్భాలు ఉన్నట్లు అకడమిక్ స్కోర్ పెంచుకోవడానికి సరోగసి రీసెర్చ్ ఉంది. ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్, డైరెక్టర్‌గా నియామకానికి కొంత అకడమిక్ పర్ఫామెన్స్ ఇండికేటర్లు ఉంటాయి. ఈమార్కులు రావడానికి అధ్యాపక బృందం బ్రోకర్లను నమ్ముకొని నకిలీ పత్రాలకు వేలకువేలు సమర్పించుకొని విశ్వవిద్యాలయాల్లో రాటిఫికేషన్ పేరుతోసఫలీకృతులవుతారు. యూనిఅనైతిక ప్రచురణ పద్ధతులతో కలిగే నష్టాల గురించి పరిశోధకులకు అవగాహన కల్పించాలి. తెలియని జర్నల్స్‌లకు పనిని సమర్పించడం గురించి జాగ్రత్తగా ఉండటం, త్వరిత, హామీతో కూడిన ప్రచురణకు హామీ ఇచ్చే మధ్యవర్తులను నివారించడం వంటివి ఇందులో ఉన్నాయి.రచయితలు తమ పనిని పారదర్శకమైన, కఠినమైన పీర్, రివ్యూ ప్రక్రియతో ప్రసిద్ధ పత్రికలకు సమర్పించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అక్రిడిటేషన్ సంస్థలు, ఇండెక్సింగ్ సేవలు పత్రికల విశ్వసనీయ తను స్థాపించడంలో నిర్వహించడంలో పాత్ర పోషిస్తాయి. కఠినమైన నైతిక మార్గదర్శకాలు, పారదర్శక సంపాదకీయ ప్రక్రియలకు కట్టుబడి ఉండాలి. పీర్-రివ్యూ విధానాలు,సంపాదకీయ ప్రమాణాలగురించి స్పష్టమైన కమ్యూనికేషన్ రచయితలు,పాఠకుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. నకిలీ వెబ సైట్‌లను సృష్టించడం, రచయితలను విక్రయించడం లేదా ఘోస్ట్ రైటింగ్‌ను సులభతరం చేయడం వంటి మోసపూరిత పద్ధతుల్లో నిమగ్నమై ఉన్న సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను మూసివేయడానికి, వ్యక్తులను జవాబుదారీగా ఉంచడానికి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నాణ్యత లేని లేదా కల్పిత పరిశోధనల వ్యాప్తిశాస్త్రీయ సమాజాన్ని ప్రజలను తప్పుదారి పట్టించగలదు. రాజీపడిన పీర్ రివ్యూబోర్డుల ప్రమేయం,నాసిరకం పేపర్ల ప్రచురణ ఈ జర్నల్స్‌తో అను బంధించబడిన చట్టబద్ధమైన పత్రికలు, పరిశోధకుల ప్రతిష్టను దెబ్బతీస్తుంది. ఇటువంటి పద్ధతులు భారతీయ పరిశోధకులు సంస్థల ప్రపంచ అవగాహనను ప్రభావితం చేస్తాయి. మోస పూరితమైన పరిశోధనలు ప్రచారం చేయబడినప్పుడు సైన్స్ సంస్థలపై ప్రజల విశ్వాసం క్షీణిస్తుంది. ఇది శాస్త్రీయ ప్రక్రియపై విశ్వాసం కోల్పోయేలా చేస్తుంది. విద్యాసంస్థలు అనైతిక ప్రచురణ పద్ధతులను గుర్తించడంలో, అరికట్టడంలో అప్రమత్తంగా ఉండాలి. ●

# ప్రజావాక్కు



### భజనపరులు ఏనాటికి ఒకరికి బలగం కాలేరు!

తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎంతోమందికి ఎన్నోరకాలుగా ఒకగుణపాఠంగా నిలిచాయి.ఇంకాకొంతమందికి ఒకఉత్సాహాన్ని, నూతనోత్తేజాన్ని ఉరకలెక్కించే విధంగా మంచి ఫలితాలను అందించాయి. ఇక విషయానికొస్తే ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యమ కాలం నుంచి ప్రత్యేకరాష్ట్రంలో దాదాపు పదిసంవత్సరాలు పరిపాలన చేసినటువంటి అప్పటి టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌వారి ముఖ్యనాయకులు ప్రస్తుతం ఏమాత్రం జీర్ణించుకోలేని ఫలితాలను చూపించాయి ఈ అసెంబ్లీ ఎన్నికలు. ఇప్పటికైనా వాస్తవాన్ని జీర్ణించుకొని జనం సంక్షేమంకోసం మాత్రమే ఆలోచించే ప్రజాప్రతినిధులను సమాజం కోరుకుంటుంది. జనానికి ముఖ్యనాయకులైన ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య ఉండే భజనపరులను కాదు.

-సింగోజు మురళీకృష్ణ, సిద్దిపేట

### ప్రతి పంచాయతీలో బడి

నిరుపేద విద్యార్థులకు విద్యదూరం కాకుండా ప్రతి పంచాయతీలో బడి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. తగినంత మంది విద్యార్థులు లేకపోవడం, ఏకోపాధ్యాయ పాఠశాలలుండడం, ఉపాధ్యాయఖాళీలు, ప్రైవేట్ పాఠశాలలప్రభావంతో పలుపంచాయతీల్లో గత రెండేళ్లుగా అనేక ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఇలా మూతపడిన పాఠశాలలు ప్రతి మండలంలోనూ ఉన్నాయి. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో పేద విద్యార్థులకు సర్కారు చదువులు అందుబాటులోకి రానుండడం సంతోషకరం. డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తే తిరిగి తెరుచుకోనున్నపాఠశాలలువిద్యార్థులతో కళకళలాడుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఉచిత పథకాలను దుర్వినియోగపరుచొద్దు

ఉచిత పథకాలు అనేవిప్రజలను దృష్టిలోఉంచుకొని అందరికీ మంచి చేసేలాఉండాలి.కానీ ఉచిత టికెట్టు పథకంతో ఆర్టీసీకి ఎలాంటి లాభం లేకపోగా ప్రయాణికుల రద్దీ పెరగడం ప్రజల్లో కల్లోలాలకి కారణమై విద్యార్థులకి తీవ్ర సమస్యగా మారింది. ఉచిత టికెట్టు పథకాన్ని విద్యార్థులకు మాత్రమే అమలు చేయాలి.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

### తప్పు సరిదిద్దిన సుప్రీం

గుజరాత్ అల్లర్లలో నిండు గర్భిణి బిల్కిస్ బానోని అత్యాచారం చేసి,వారి బంధువుల్ని హత్యచేసిన కేసులో యావజ్జీవ శిక్షపడిన 11 మంది నేరస్తులను జైలు నుండి ముందే విడుదల చేసిన గుజరాత్ ప్రభుత్వం నిర్ణయాన్ని కొట్టివేస్తూ వారిని మళ్లీ జైలుకి పంపమని సుప్రీం తీర్పు నివ్వడం మంచి పరిణామం. న్యాయస్థానం పట్ల, చట్టం పట్ల బాధితురాలిలోనే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపే మంచి తీర్పు. ప్రస్తుత నిబంధనల మేరకు అత్యాచారం, హత్య కేసుల్లో యావజ్జీవ శిక్ష పడే ఖైదీలకు ఇలా క్షమాభిక్ష శిక్ష తగ్గింపు కోసం అడిగే అవకాశం లేదు. అందుకనే వారు 1992 నుండి 2014 వరకు అమలవుతున్న నిబంధనల మేరకు శిక్షతగ్గించమని కోరడం,వెంటనే గంపగుత్తుగా గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం సరేననడం, కేంద్రం కూడా ఆమోదం తెలపడం జరిగిపోయింది.2022లో ఈఉదంతం అందరికీ తీవ్ర అన్యాయంఅనిపించింది.ఇప్పుడా నిర్ణయాన్ని సుప్రీం కొట్టివేయడం, జరిగిన తప్పును సరిదిద్దే చర్య.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి!

భారతదేశంలో స్థానికసంస్థలకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. దేశానికి వెన్నుముక గ్రామాలు అని మనకీ తెలుసు. మరీ అలాంటి గ్రామాలు అభివృద్ధిచెందితేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకుపోతుంది. సరిగ్గా కనీస సరైనసౌకర్యాలు లేని గ్రామాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఎన్నో ఉన్నాయి. మరీ అలాంటి వాటి కోసం మన ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలి. భారత రాజ్యాంగంలో స్థానిక సంస్థలను గురించి అధికరణ 73,74లు వివరిస్తాయి. స్థానిక సంస్థలను పాలన ఒక ప్రత్యేక కోణంలో ఉంటాయి. అర్హతలు జోడించాలి. స్థానిక సంస్థలలో సర్పంచ్ దగ్గర నుండి జిల్లాస్థాయి వరకు పోటీ చేసే ప్రతి ఒక్కరికీ కనీస అర్హత ఉండే విధంగా చూడాలి.

-కిరణ్ ఫిషర్, హైదరాబాద్

### రోడ్లు బాగు చేయండి

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలుపడి ఉండటమే. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు.ప్రజల ప్రాణాలు గాల్లోకలిసిపోతున్నా ఏమాత్రం స్పందించ దంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరితగతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం

# రానున్న ఓట్ల పండుగలో రాజెవరో, బంటెవరో?

బుగ్గన మధుసూదన రెడ్డి

మరో మూడు నెలల్లో రానున్నది ఓట్ల పండుగ. ఈ పండుగకు దిశ, నిర్దేశం చేసేది మాత్రం ముమ్మాటికీ ఓటరు దేవుళ్లే. ఎందుకంటే వారు ఏ పార్టీ వారివైపు ఓట్ల వర్షం, సునామి సృష్టిస్తారో అంతిమంగా వారే విజేతలు. అయితే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా వైఎస్సార్సీపీ పార్టీ, టిడిపి మధ్యనే ప్రధాన పోరు జరగబోతున్న విషయం మనందరికి బాగా విదితమే.ఒకవైపు వైఎస్సార్సీపీ పార్టీ ఒంటరిగా ఎలక్షన్ల రణరంగంలోకి దిగుతుండగా, మరో వైపు టిడిపి పార్టీ మాత్రం జనసేనతో పొత్తుపెట్టుకొని మరీ ఓటరు దేవుళ్ల పాల్గొనే ఈ యుద్ధక్షేత్రంలోకి అడుగిడబోతున్నది. మరీ ఈరెండు పార్టీలమధ్య జరిగే మహా సంగ్రామంలో రాజు ఎవరో బంటు ఎవరో నిర్ణయించేది మాత్రం కచ్చితంగా మన ఓటరు మహాశయులే. అయితే అతి త్వరలో రాబోయే ఈ2024అసెంబ్లీ ఎలక్షన్స్‌లో మాత్రం ఇరుపార్టీల వారు గెలుపు మాది అంటే మాది అని ఢంకా బజాయించి చెబుతున్నారు. అందులో భాగంగా ప్రస్తుత మనఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్సీపి పార్టీవారు తాము ఎలక్షన్ల ముందు ఇచ్చిన అన్నిహామీలను తు.చ తప్పకుండా అమలు చేశాము కాబట్టి నూటికి 90భాగాలు తమకే అశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలసంపూర్ణ మద్దతు, అన్ని కులాల, మతాల, వర్గాల వారి తోడ్పాటు తమకే ఉంది అని వైఎస్సార్సీపీ పార్టీ వారు ఎనలేని ధీమా వ్యక్తం చేస్తుండగా, మరోవైపు టిడిపి పార్టీవారు సైతం అధికార పార్టీ వారిపై ఉన్న కొద్దో గొప్పో వ్యతిరేకత, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ టిఆర్ఎస్ చావుదెబ్బ తిన్న విషయాన్ని దృష్టిలోపెట్టుకొని ఆరాష్ట్రంలో లాగే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రజలు మార్పు కోరుతున్నారు. కాబట్టి మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టిడిపిపార్టీ అధికారంలోకి రావడం అని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశల, ఊహల పల్లకిలో సేద తీరుతున్నారు. పవలిస్తున్నారు. అదే విధంగా 'ఆలు లేదు చూలు లేదు అల్లుడేమో సోమలింగం' అన్న తరహాలో గత అసెంబ్లీ ఎలక్షన్స్‌లో ఎంతమాత్రం ప్రభావం చూపకపోయినా జనసేన పార్టీ సైతం ఈసారి టిడిపి పార్టీతో పొత్తు పెట్టుకొని ఏదో సాధించి తీరతాం అని అను



కుంటున్నారు. అయితే ప్రజానాడిని పసిగట్టడం అంత తేలికైనా విషయం కాదని ఇరు పార్టీల వారికిదాదాపు తెలిసిన జగమెరిగిన సత్యం కూడా. అయితే అన్నింటికి మించి ఇరు పార్టీల వారు అతి త్వరలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్‌సమయంలో ఓటరు దేవుళ్ల శరణువేడాలంటే మాత్రం డబ్బును, పైసలను, మంచినీళ్ల ప్రాయంగా ఖర్చుపెట్టి తీరాల్సిందే. అయితే ఇక్కడ అందరూ ఓటర్లు పైసలు తీసుకొని ఓట్లు వేస్తారు అనికాదు. గత 20 సంవత్సరాలుగా మనం చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ వారైనా ఎలక్షన్స్‌లో పెట్టేఖర్చు మాత్రం వందల కోట్ల మీదే ఉంటుంది అనేమాట జగమెరిగిన సత్యం.అంటే ఈ ఎలక్షన్ల యుద్ధక్షేత్రంలో అంతోఇంతో ప్రభావం చూపించేది కచ్చితంగా 'నోటు' అనే ఆయుధమే అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. ఏదిఏమైనా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ల పండుగ త్వరలో వస్తున్న నేపథ్యంలో యావత్తు రాష్ట్ర ప్రజలకు మాత్రం ఒక గొప్ప సందడే. ఎందుకంటే ఏ ఊర్లో చూసినా ముఖ్యంగా గ్రామాల్లో అయితే ఆయారచ్చబండల దగ్గర ఎలక్షన్ల గురించి ఇరు పార్టీల బలబాలాలు, విజయావకాశాల గురించి బత్కానీలు కొట్టడం, కాయ్ రాజా కాయ్ అంటూ పందెలకు సై అనడం ఇలా ఒక్కొక్కరు ఒక్కోతరహాలో కేవలం ఎలక్షన్ల ఫలితాల గురించే మాట,మంతి కలుపుతూ ఒక హంగామా సృష్టిస్తూ ఉంటారు. అయితే చూసేవారికి మాత్రం ఈ తంతు కార్యక్రమం తమాషాను, మజాను, ఎనలేని వినోదం ఇస్తూ ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏమైనా ఈ మధ్యకాలంలో ఓటరు మహాశయులు బాగా పరిణతి చెంది, వివేకం కలిగిన వారై ఉండడంతో ఏ పార్టీ వారు కూడా ఓటరు దేవుళ్లను ఎలాంటి పరిస్థితుల్లో తక్కువ అంచనా వేయడానికి సంసిద్ధంగా లేరు. అయితే ఇరు పార్టీల వారు మాత్రం ఓటరు దేవుళ్లను ఆకర్షించడానికి ఎన్ని టక్కు టమార విద్యలు ఉపయోగిస్తారో లెక్కేలేదు. అదేమాదిరి ఈ ఎలక్షన్ల యుద్ధభూమిలో చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.కాబట్టి ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు మాత్రం తమ సర్వశక్తులు ఒడ్డి తమ తమ పార్టీలను విజయతీరాలకు చేర్చేందుకు మనసా, వాచ,కర్మణ ఒకగొప్ప భగీరథ ప్రయత్నం చేయడం మాత్రం తథ్యం. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు.ఇరు పార్టీల భవిష్యత్ అంతా ఓటర్ల చేతుల్లోనే ఉంది. ఓటరు మహాశయులు ఏ పార్టీ వారిని నిలువునా ముంచుతారో ఏ పార్టీ వారిని ఒడ్డుకు చేర్చుతారో అంతా సస్పెన్స్. ఎవరు ఎన్ని చెప్పినా ఓటరు దేవుళ్ల తీర్పు మాత్రం ఎవ్వరికి ఊహకు కూడా అందని, కలలో, ఇలలో కూడా రాని విషయం అనే మాట పచ్చి యదార్థం. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఇస్రోకు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు



ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్న ఇస్రో ప్రముఖులు

**శ్రీహరికోట (తడ), జనవరి 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ అసమానమైన పరాక్రమాన్ని దృఢత్వాన్ని ప్రదర్శించిన కారణంగా 2023కు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంది. 2023లో అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రయోగం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయడంతో చరిత్ర సృష్టించడం, ఆదిత్య ఎల్1తో ఆశించిన లక్ష్యం సాధించడం కాకుండా కనీసం 190 ప్రైవేటు స్పేస్ స్టార్టప్‌లు అందుబాటులోకి రావడం వంటి ఘన విజయాలతో ఇస్రోకు ఈ అవార్డు దక్కింది. జాతీయ టివి ఛానల్ ఏర్పాటు చేసిన ఈ అవార్డును కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అందజేశారు. 2023 సంవత్సరానికి గాను అత్యుత్తమ విజయం విభాగంలో ఇస్రోకు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, చంద్రయాన్-3 ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పి.వీరముత్తువేల్‌లు న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నట్లు శుక్రవారం ఇస్రో ప్రకటించింది. అంతరిక్ష పరిశోధనల సరిహద్దులను ముందుకు తీసుకురావడంలో ఇస్రో చేసిన విశేషమైన సహకారాన్ని ఈ అవార్డు గుర్తించింది. చంద్రయాన్-3 పూర్తిగా స్వదేశీ తయారీ మాత్రమే కాకుండా సుమారు రూ.600 పెట్టుబడితో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రయోగించినట్లు జితేంద్రసింగ్ వెల్లడించారు. ఈ ప్రయోగాన్ని ఆదిత్య ఎల్1 ప్రయోగాలను దేశంలోని సామాన్య ప్రజలు కూడా ఆసక్తితో వీక్షించినట్లు పేర్కొన్నారు. పెద్దసంఖ్యలో మీడియా వారు సైతం ఈ ప్రయోగాల సమయంలో స్పందించారని, ఎన్నో కథనాలు ఇస్రోపై వచ్చాయన్నారు. వెయ్యి మందికి మీడియా వ్యక్తులు చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో వివిధ కేంద్రాలలో ఆ దృశ్యాలను వీక్షించినట్లు చెప్పారు. ఇటువంటి చారిత్రక అంతరిక్ష పరిశోధనలు విజయవంతం అవడం ఒక ఎత్తు అయితే, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చరిత్రలోనే ఏకంగా 190 ప్రైవేటు స్పేస్ స్టార్టప్‌కు మనకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. నాలుగేదేళ్ల క్రితం ఇస్రోకు కేవలం ఒకే ఒక్క స్టార్టప్ ఉందని, అది ఇప్పుడు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చే విధంగా 190 స్టార్టప్‌లకు పెరిగిందన్నారు. ముఖ్యంగా 2023 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా పెట్టుబడులు వచ్చినట్లు చెప్పారు. ఆర్థిక వనరులు, జ్ఞానవనరులు అన్నింటిలోను భారతదేశం అగ్రగామిగా నిలిచిందంటే అది శాస్త్రవేత్తల సమిష్టి కృషిగా అభివర్ణించారు. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1, స్టార్టప్‌ల రాకతో 2023 ఇస్రో విజయానికి సంబంధించిన త్రయంగా తాను చెప్పగలనని జితేంద్రసింగ్ ప్రశంసించారు.



## మోడీ 11 రోజుల ప్రత్యేక అనుష్ఠానం

**న్యూఢిల్లీ,జనవరి 12:** అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ట నేపథ్యంలో నేడు ప్రధాని మోడీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సమీపిస్తోన్న తరుణంలో ఆ మహత్కార్యాన్ని వీక్షించేందుకు దేశమంతా ఎదురుచూస్తోంది. ఈ ప్రాణప్రతిష్టకు ఇంకా కొన్నిరోజులే మిగిలి ఉన్నందున శుక్రవారం ప్రధాని మోడీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ రోజునుంచి తాను ప్రత్యేక అనుష్ఠానాన్ని అనుసరిస్తానని వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆడియో సందేశం విడుదల చేశారు. దానిని తన అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో పోస్టు చేశారు. ఈ మహోన్నత ఘట్టాన్ని కనులారా వీక్షించే అవకాశం కలగడం తన అదృష్టమని పేర్కొన్నారు. రామాలయ ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11రోజులే మిగిలి ఉంది. ఈ ప్రారంభోత్సవానికి దేశప్రజల తరపున ప్రతినిధిగా ఉండడం నాఅదృష్టం.దీనిని దృష్టిలో ఉంచుకొని 11రోజుల ప్రత్యేక ఆరాధన మొదలు పెడుతున్నాను.ప్రస్తుతం ఎంతో ఉద్వేగంతో ఉన్నారు.నా మనసులో తొలిసారి ఇలాంటి భావాలు మొదులుతున్నాయి. దేవుడి ఆశీస్సుల వల్లేకొన్ని వాస్తవ రూపం దాల్చుతాయి. ఈ ప్రారభోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామభక్తులందరికీ ఒక పవిత్ర సందర్భం అంటూ సందేశం ఇచ్చారు. జనవరి 12న ఛత్రపతి శివాజీ మాతృమూర్తి జయంతి. 'జిజియాబాయి గురించి తలచుకున్నప్పుడు నా తల్లి గుర్తుకువస్తుంది. ఆమె చరమాంకం వరకూ రాముడి సేవలోనే తరించింది 'అని మోడీ ఉద్వేగానికి గురయ్యారు. ప్రధాని తల్లి హీరబెన్ 99 ఏళ్ల వయసులో 2022లో కన్నుమూశారు.

# మాజీ ప్రేయసిని పెళ్లాడిన బ్రూనే యువరాజు

**బందర్‌సేరి బెగవాన్(బ్రూనై), జనవరి 12:** అత్యంత సంపన్నమైన రాజకుటుంబంనుంచి వచ్చిన యువరాజు ఆసియాలోనే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్‌గా పేరున్న బ్రూనే యువరాజు తనప్రేయసిని వివాహమాడుతున్నాడు. ఒక సాధారణ యువతిని మెచ్చి పెళ్లికి సిద్ధం అయ్యాడు. యుద్ధవిమానాలు



నడపడం, స్పీడ్‌బోట్లలో ప్రయాణం, తరచూ అర్ధనగ్నంగా ఛాతిప్రదర్శనతో ఇన్‌స్టారీల్ హీరోగా మారిన ఈ ఆసియా బ్యాచ్‌లర్ ఒకప్పటి తమ గర్ల్‌ఫ్రెండ్‌ను పెళ్లాడుతున్నాడు.

32 ఏళ్ల మాటీన్ 29 ఏళ్ల ప్రేయసిని పరిమిత ఆహూతులమధ్య రాజధాని బందర్‌సేరి బేగవాన్‌లోని ఒక మసీ దులో వివాహం చేసుకున్నాడు. బ్రూనే సుల్తాన్ లలో పదో యువరాజుగాను, సుల్తాన్ హసనల్ బోల్కియా నాలుగో కుమారుడయిన మాటీన్ చమురు సంపన్న దేశం అయిన బ్రూనై సిం హాసనంపైకి ఇంకా రాకపోయినా తరచూ వార్త ల్లోకి వస్తూ ఒకవిధంగా బ్రూనై సామ్రాజ్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారాడు. రాజకుటుంబానికి ప్రజాసంబంధాలపరంగా ఒకస్థిరాస్థిగా మారిన మాటీన్ ఒకసామాన్య యువతి ఒకప్పటి గర్ల్‌ఫ్రెండ్‌ను వివాహమాడుతుండటం ఇపుడు మళ్లీ వార్తల్లోకి వచ్చింది.

బ్రూనై రాజకుటుంబం ఇప్పటికీ పలు కుంభకోణాలల్లో చిక్కుకుంది. అవి నీతి, పక్షపాతం అంటూ ఏళ్ల తరబడి ప్రపంచం నోట నానుతోంది.ఎటొచ్చీ ఇప్పటివరకూ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్‌గా కొనసాగిన మాటీన్ ఆకస్మికంగా వివాహం చేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. తన ప్రేయసి యాంగ్‌ములియా అనిషా రోష్నాను వివాహం చేసుకున్నట్లు తెలిపారు. బ్రూనై సమాజంలో ప్రిన్స్ మాటీన్ ఒక అంబాసిడర్‌గా మారాడని, నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచినట్లు పలువురు ఇన్‌స్టా ఫాలోవర్లు వెల్లడించారు. ఐదు దశాబ్దాలపాటు సింహాసనంపై కొనసాగిన 77ఏళ్ల సుల్తాన్‌కూడా ఇపుడు సామా జికంగా సంబంధాలను పెంచుకుంటూ వస్తున్నారు. హాలివుడ్ నటుడు టామ్ క్రూయిస్‌కంటే ఎక్కువమంది ఈ బ్రూనే యువరాజుఅంటే ఆసక్తి చూపిస్తారు. మొత్తం 2.50లక్షల లైకులు వచ్చాయి.

# అయోధ్యకు ఉచిత రైలు ప్రయాణం: చత్తీస్‌గఢ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**రాయ్‌పుర్, జనవరి 12:** అయోధ్య ప్రారంభోత్సవం సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఇప్పటికే అన్ని రాష్ట్రాల నుంచి అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి కానుకలు వెళ్లాయి. అయోధ్యలో రాముడు కొలువు దీరనున్న ఈ నెల 22వ తేదీన డ్రై డేగా పాటించాలని ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఆదేశాలు జారీ చేశాయి. మరికొన్ని రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవు కూడా ప్రకటించారు. ఇక దేశవ్యాప్తంగా ఆ రోజు ఇళ్లు, దేవాలయాల్లో దీపాలు వెలిగించాలని ప్రధాని నరేంద్రమోడీ, అయోధ్య ఆలయ అధికారులు సూచించారు. ఈ క్రమంలోనే తాజాగా చత్తీస్‌గఢ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చత్తీస్‌గఢ్ నుంచి అయోధ్యకు ఉచిత రైలు సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. అయోధ్య శ్రీరాముడిని దర్శించుకోవాలనుకునే వారి కోసం వార్షిక ఉచిత రైలు ప్రయాణానికి సంబంధించిన పథకానికి చత్తీస్‌గఢ్ సర్కార్ ఆమోదం తెలిపింది. సిఎం విష్ణుదేవ్‌సాయి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉచిత రైలు ప్రయాణ పథకం సాయంతో 20 వేల మందికిపైగా భక్తులు అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించుకోగలుతారని ముఖ్యమంత్రి వెల్లడించారు. అయితే ఈ పథకానికి అర్హులు కావాలంటే కొన్ని నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. 18 నుంచి 75 యేళ్ల వయసున్న వారు వైద్యపరంగా ఫిట్‌గా ఉన్నవారు ఈ పథకానికి అర్హులని సిఎం విష్ణుదేవ్‌సాయి తెలిపారు. అయితే మొదటి దశలో 55 యేళ్లు, ఆ పైబడిన వారిని ఎంపిక చేయనున్నారు. యాత్రికుల ఎంపిక కోసం ప్రతి జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని




ఏర్పాటు చేస్తామని సిఎం చెప్పారు. ఈ ఉచిత అయోధ్య రైలు ప్రయాణ పథకాన్ని చత్తీస్‌గఢ్ టూరిజం బోర్డు నిర్వహిస్తుందని, అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ అందిస్తుందని పేర్కొన్నారు.

# హిమాచల్ డిజిపి తొలగింపు ఉత్తర్వులను స్తంభింప చేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 12:** హిమాచల్‌ప్రదేశ్ డిజిపి సంజయ్‌కుందును తొలగించాలంటూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు పక్కనపెట్టింది. ఒక వ్యాపారిపై అనుచిత ఒత్తిడి తెచ్చారని, తన భాగస్వాములనుంచి తనకు ప్రాణ హాని ఉందన్న ఫిర్యాదులపై డిజిపి ఏకపక్షంగా వ్యవహరించారని చెపుతూ ఆయన పదవిలో కొనసాగేందుకు నైతిక అర్హత లేదని వెంటనే ఆయన్ను తొలగించాలని హిమాచల్ హైకోర్టు తీర్పుచెప్పింది. దీనిపై డిజిపి సవాల్‌చేయడంతో సుప్రీం బెంచ్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉత్తర్వులు జారీచేసింది. జనవరి తొమ్మిదవ తేదీ హిమాచల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను డిస్మిస్ చేయాలని, అంతకుముందు ఇచ్చిన మార్గదర్శకాలను కూడా రద్దుచేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసారు. ఈదశలో హైకోర్టు ఉత్తర్వులు అమలుచేయడం సాంప్రదాయంకాదని, కుందును డిజిపి పోస్టునుంచి తప్పించాలని జారీచేసిన ఉత్తర్వులు పక్కన పెడుతున్నట్లు ప్రకటించారు. హైకోర్టు ఉత్తర్వులు ఈతరుణంలో అమలు చేయడం మంచి పద్దతి కాదని, ఇప్పటికే కేసులో సిట్ ఏర్పాటు అయిందని, సిట్‌పైనా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉన్నందున తొలగించాలని చేసిన డిమాండ్‌కు ఆధారాలు లేవని అభిప్రాయపడింది. రాష్ట్రప్రభుత్వం వెంటనే సిట్ ఏర్పాటు చేయాలని బెంచ్ ఆదేశించింది. అలాగే కాంగ్రా ఎస్‌పి శాలిని అగ్నిహోత్రిని కూడా ఇలాగే పదవినుంచి తప్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆమె దాఖలు చేసిన అప్పీలును సుప్రీం తోసిపుచ్చింది. అయితే వారిని ఆస్థానాల నుంచి బదలి చేయాలని కోరింది. దీనివల్ల సిట్ దర్యాప్తునకు ఆటంకాలుండవని తేల్చారు.అలాగే సిబిఐ దర్యాప్తు చేయాలన్న వాదనను కూడా తోసిపుచ్చారు. ఇద్దరు అధికారుల నైతికతను ప్రశ్నించలేమన్నారు. అయితే హైకోర్టు మాత్రం డిజిపి తన అధికారంతో వివాదం పరిష్కరించుకోవాలని సూచించారని, ఆయన అధికారం దుర్వినియోగం చేసారని వాదించింది. కాంగ్రా ఎస్‌పి అగ్నిహోత్రి తన హోదాను దుర్వినియోగంచేసారని ప్రాథమిక ఆధారాలున్నట్లు తెలిపింది. ఈనెల 3వ తేదీ టాప్ కోర్టు రాష్ట్రప్రభుత్వం డిజిపి తొలగింపు ఉత్తర్వులపై స్టే విధించింది. డిజిపి వెంటనే రీకాల్ పిటిషన్‌ను హైకోర్టులోదాఖలుచేయాలని సూచించింది.



# సిక్కింలో పోటీ లేకుండానే రాజ్యసభకు బిజెపి అభ్యర్థి

**గ్యాంగ్టక్, జనవరి 12:** సిక్కింలో ఉన్న ఏకైక రాజ్యసభ స్థానంనుంచి ఎలాంటిపోటీలేకుండా బిజెపి అభ్యర్థి ఎంపికయానయరు. పాకానయంగ్ జిల్లాలోని గ్నాతాంగ్ మాచాంగ్ స్థానంనుంచి ఎరమ్మెల్యేగా ఉన్న లేప్చా రాజ్యసభ స్థానంలో పోటీలేకుండా ఎన్నికయ్యారు. ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారంలోని ఎస్కేఎం బలపరిచింది. నామినేషన్ వేయడం కూడా లేప్చా ఒక్కరే దాఖలుచేసారు. రిటర్నింగ్ అధికారి లలిత్‌కుమార్ గురుంగ్ చేతులమీదుగా దోర్జీ త్సే రింగ్ లేప్చా ఎన్నికైనట్లు ధృవపత్రం కూడా తీసుకున్నారు. సిక్కిం రాజ్యసభ సభ్యుడిగా లేప్చా ఎస్‌డిఎఫ్‌కు చెందిన హీసే లాచుంగ్‌పా స్థానంలో




వస్తున్నారు. హీసే పదవీకాలం వచ్చేనెల 23వ తేదీతో ముగుస్తోంది. 32 మంది సభ్యులున్న సిక్కిం అసెంబ్లీలో ఎస్కేఎంకు 19 మంది, బిజెపికి 12 మంది ఎస్డీఎఫ్‌కు కేవలం ఒకే ఒక్కరున్నారు. గత అసెంబ్లీఎన్నికల్లో బిజెపి ఒక్క సీటును కూడా గెలవలేదు. ఎస్కేఎం అధికారం చేపట్టింది. లేప్చా మొత్తం తొమినమది మంది ఎమ్మెల్యేలతో కలిసి ఎస్‌డిఎఫ్‌నుంచి బిజెపికి మారారు. దీనితోసిక్కింలో రెండో అతిపెద్దపార్టీగా బిజెపి అవతరించింది. బిజెపి ఎన్నికల్లో రెండుస్థానాలు గెలవడంతో మొత్తం సంఖ్య 12కి పెరిగింది. హిమాలయ రాష్ట్రంలో బిజెపికి బూస్ట్ ఇచ్చిన లేప్చాను ప్రోత్సహించే లక్ష్యంతోనే ఆయనకు రాజ్యసభ టికెట్‌ఇచ్చింది. ఒక జాతీయ పార్టీనుంచి రెండో ఎంపిగా లేప్చా రికార్డులకెక్కారు. కాంగ్రెస్ నేత కర్మా తోప్డెన్ రాష్ట్రం తరపున 1988నుంచి 1994వరకూ రాజ్య సభలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు.

# 5.7%గా రిటైల్‌ద్రవ్యోల్బణం: ఆహార ఉత్పత్తుల ధరలపెరుగుదలే కీలకం



**న్యూఢిల్లీ, జనవరి 12:**రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగునెలల గరిష్టానికి చేరింది. డిసెంబరునెలలో 5.69శాతంగా నమోదయింది. ప్రత్యేకించి ఆహార ఉత్పత్తులదరలు 9.5శాతంపెరగడమే ఇందుకు కారణం. పట్టణప్రాంతాల్లో 10శాతానికి కూడా పెరిగినట్లు తేలింది. నవంబరునెలలో 5.5శాతం మాత్రమే ఉన్న రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరులో 5.69శాతానికి పెరిగింది. గత ఏడాది డిసెంబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.72శాతంగా ఉంది. ప్రస్తుత గణాంకాలనుచూస్తే గత ఏడాదికంటే కొంతమేర తగ్గిన్లు కనిపిస్తోంది. డిసెంబరులో ఆహార ఉత్పత్తుల ధరలు 9.53 శాతంపెరిగాయి. గత ఏడాది కేవలం 4.19శాతం మాత్రమే ఉంది. ఇక గత ఏడాది 2023లో 8.7శాతంగా ఉన్నాయి. ఇక రిజర్వుబ్యాంకు ద్వైమాసిక మానిటరీ పాలసీ సమావేశంలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ మాట్లాడుతూ ద్రవ్యోల్బణం రానున్న మాసాల్లో మరింతగా తగ్గుతుందని అం చనా వేసారు. ప్రముఖ వార్తాసంస్థలు నిర్వహించే సర్వేతోపోలిస్తే తక్కువగానే ఉంది. డిసెంబరులో 5.87శాతంగా ఉంటుందని సర్వేలుచెపితే కేవలం 5.69శాతంగా నమోదయింది. అలాగే ఆర్బీబీ అంచనావేసిన ఆరుశాతం కంటే తక్కువగానే ఉంది. వరుసగా నాలుగోనెలలో కూడా ఆర్బీఐ అంచనాలను తల్లకిందులుచేసింది. అత్యధికంగా ఆహారం, శీతలపానీయాల కేటగిరీలోనే 8.70 శాతం ధరలు పెరిగి ద్రవ్యోల్బణ పెరుగుదలను నమోదుచేసింది. ఇక నవంబరునాటి పారిశ్రామిక ఉత్పత్తిసూచీ ఐఐపిని చూస్తే 2.4శాతానికి తగ్గింది. 2023 మార్చితర్వాత ఇదే కొంతమేర తగ్గడం. మార్చిలో 1.7శాతంగా మాత్రమే ఉంది. కీలక రంగాల్లో ప్రధానంగా ఉతనపత్తిరంగం మందగమనంతో వృద్ధిని నమోదుచేసింది. 12 శాతంగా ఉంది. ఆ తర్వాత రెడీమేడ్ దుస్తులు, ఫర్నిచర్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ ఉతనపత్తులు, పరిశ్రమలవంటి వాటిలో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. విద్యుత్‌రంగంలో 5.8శాతం వృద్ధి ఉంటే మైనింగ్ అంటే గనుల రంగంలో 6.8 శాతం వృద్ధి ఉన్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

# ఉత్తర కొరియాపై నిఘా కోసం ఉపగ్రహాన్ని ప్రయోగించిన జపాన్

**టోక్యో జనవరి 12:** కొన్ని నెలలుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న ఉత్తర కొరియాపై నిఘా వేసేందుకు జపాన్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఒకనిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇది ఉత్తర కొరియా దళాల కదలికలను తెలుసుకోనుంది. వాతావరణంలో ముప్పులను ముందస్తుగా గ్రహించి అప్రమత్తం చేస్తుంది. దిహెచ్ 2ఎ రాకెట్ సాయంతో మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తనేగషిమా స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించింది. ఈ ఉపగ్రహం స్పష్టమైన చిత్రాలను తీయగలదు.

1988లో ఉత్తరకొరియా క్షిపణి జపాన్ గగనతలంపై నుంచి ప్రయా ణిం చింది. నాటి నుంచి సొంతంగా నిఘా ఉప గ్రహ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసుకొంది. 10 ఉపగ్రహాల నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టు కొంది. క్షిపణి ప్రయోగాలను ఈ నెట్‌వర్క్ సాయంతో వేగంగా గుర్తించే అవకాశం జపాన్‌కు లభిస్తుంది. మరోవైపు అంతరిక్ష ప్రయోగాలను మరింత వేగవంతం చేసేందుకు హెచ్3 రాకెట్‌ను కూడా అభివృద్ధి చేస్తోంది.



# వాణిజ్య నౌకలకు రక్షణగా భారత్ యుద్ధ నౌకలు

**న్యూఢిల్లీ, జనవరి 12:** అరేబియా సముద్రంలో గత వారం హైజాక్‌కు గురైన నౌకలోని సిబ్బందిని భారత నావికా దళానికి చెందిన మెరైన్ కమాండోలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి కాపాడారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో సోమాలియా పైరెట్లను, డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు భారత నావికాదళం ప్రత్యేక దృష్టిసారించింది. ఇందులో భాగంగా అరేబియా సముద్రం, ఏడెన్ గల్ఫ్ ప్రాంతంలో ఆరు నుంచి 10 ప్రధాన యుద్ధ నౌకలను మోహరించినట్లు సైనికాధికారులు శుక్రవారం వెల్లడించారు. సముద్రంలో ప్రతి కదలికను ఇవి నిశితంగా గమనిస్తున్నాయని, ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా తక్షణం స్పందించే విధంగా సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వాణిజ్య నౌకలను రక్షణగా ఇవి నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయి. గత వారం 15 మంది భారతీయులు సహా 21 మంది సిబ్బంది ఉన్న ఎం.వి.లీలా నార్‌ఫోన్ నౌకను సోమాలియా పైరెట్లు హైజాక్ చేశారు. వెంటనే భారత నావికాదళం ఐఎన్ఎస్ చెన్నై డిస్ట్రాయర్ నౌకను, యుద్ధ విమానాన్ని రంగంలోకి దింపింది. నౌకలోకి మెరైన్ కమాండోలు ప్రవేశించి సిబ్బందిని కాపాడారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధానికి నిరసనగా ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలే లక్ష్యంగా గత కొన్ని వారాలుగా హౌతీ రెబల్స్ దాడులు చేస్తున్నారు. వారికి మద్దతుగా కొందరు పైరెట్లు అరేబియా సముద్రంలో నౌకలను హైజాక్ చేస్తున్నారు. దీంతో వారిని కట్టడి చేసేందుకు అమెరికా, బ్రిటన్ సైన్యాలు శుక్రవారం హౌతీ రెబల్స్‌పై ప్రతీకార దాడులు నిర్వహించాయి. యెమెన్‌లో వారి అధీనంలో ఉన్న డజనుకుపైగా స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి.



# ముంబై విమానాశ్రయంలో రూ.40కోట్ల కొకైన్ స్వాధీనం

**ముంబై, జనవరి 12:** ముంబై విమానాశ్రయంలో భారీగా కొకైన్ పట్టుబడింది. ఓ థాయ్ మహిళ నుంచి రూ. కోట్లు విలువ చేసే కొకైన్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. కొకైన్ అక్రమ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు అడిస్ అబాబా నుంచి వచ్చిన 21 యేళ్ల థాయ్ మహిళను అధికారులు ముంబై విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. ఆమె సామాన్లను నిశితంగా పరిశీలించగా తెల్లటి పొడిలాంటి పదార్థాన్ని కలిగిన కొన్ని ప్యాకెట్లు ఆమె ట్రాలీబ్యాగ్‌లో బయటపడ్డాయి. వాటిని పరీక్షించగా కొకైన్ అని తేలింది. పట్టుబడిన కొకైన్ విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ. 40 కోట్లుగా ఉంటుందని అంచనా. ఈమేరకు సదరు మహిళపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

# సిఇసి, ఇసి నియామకాల చట్టంపై కేంద్రానికి సుప్రీం నోటీసులు




**న్యూఢిల్లీ, జనవరి 12:** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల నియామకం, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ చట్టాన్ని కొట్టేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభు త్వానికి నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్‌లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. పాత చట్టం ప్రకారం సిఇసి, ఇసిలను ప్రభుత్వ సిఫారసుల మేరకు రాష్ట్రపతి నియమించే వారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన చట్టం ప్రకారం ఇక నుంచి ఈ బాధ్యతలను సెర్చ్, ఎంపిక కమిటీలు నిర్వహించనున్నాయి.అయితే కొత్త చట్టం ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియంత్రించేలా ఉందనే విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై స్టే విధించాలని కాంగ్రెస్‌నేత జయ ఠాకూర్, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాది గోపాల్‌సింగ్ సహా పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. శుక్రవారం వీటిపై విచారణ జరిపిన న్యాయ స్థానం కేంద్ర ప్రభుత్వం వాదనలు వినకుండా స్టే విధించలేమని పిటిషనర్లకు స్పష్టం చేసింది.

# 'బిల్కిస్ బానో కేసులో అప్పుడే న్యాయం'



**అమ్మాదాబాద్, జనవరి 12:** బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం. ఆమె కుటుంబసభ్యుల హత్య కేసులో 11మంది దోషుల శిక్షా కాలం తగ్గింపుని రద్దు చేస్తూ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిన విషయం విదితమే. దీనిపై ఈ కేసులో ఏకైక ప్రత్యక్ష సాక్షి స్పందించారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగి నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానాకి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అప్పుడు ఈ ప్రత్యక్ష సాక్షి వయసు ఏడేళ్లు. ఇప్పుడు 28 సంవత్స రాలు. 'నా వాళ్లను కళ్ల ముందే చంపడం చూసి, ఎంతో వేదనకు గుర య్యాను. ఆ రోజు మృతి చెందిన 14 మందిలో నా తల్లి, సోదరి ఉన్నారు. ఇన్నే ళ్లు గడిచినా, ఆ ఘోరు ఘటన నన్ను వెంటా డుతూనే ఉంది. అది గుర్తొస్తే ఇప్పటికీ ఉలిక్కిపడి లేస్తుంటాను. ఆ దోషుల్ని విడుదల చేసిన రోజున చాలా బాధేసింది. కానీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాస్త ఊరటనిచ్చింది. వారిని ఉరితీయాలి లేకపోతే జీవితాంతం జైల్లో ఉంచాలి. అప్పుడే న్యాయం జరిగి నట్లు'అని ఆ సాక్షి అన్నారు. ఆ ఘటనలో 17మందిపై దాడి చేయగా, 14 మంది మృతి చెందారు. బిల్కిస్ బానో, ఈ సాక్షి, మరో నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలతో బయటపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
నిట్ నెం.61/ఏ.టి.ఓ/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 10.01.2024
ఏలూరు జిల్లాలోని MPLADS గ్రాంట్ నందు ఒక పనికి గాను అంచనా విలువ: రూ.75.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరణ తేది: 17.01.2024 నుండి 31.01.2024, మ.3.30 గం. వరకు. తదుపరి వివరాలను https://tender.apeprocurement.gov.in లో పొందవచ్చును.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, పంచాయతీరాజ్ సర్కిల్, ఏలూరు
DIPR.No.12442/CL/Advt/1/1/2022-23, తేది: 12.01.2024

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.46/VMC/CDB/2023-24, Dt.12-01-2024
GGMP, Roads, Drains, Steps, RCC, Approaches, Repairs, HDPE Pipe Line, Pipe Lines, Roofing, Sewerage line, UGD, Community Halls, Wall, Culverts, Slabs, Toilets, High Mast Lights (Total 89 works) - Est. Amount. 1973.13 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of. Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
Sd/- COMMISSIONER

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## రెండురోజుల్లో అంతర్ జిల్లాచెక్ పోస్టులు ఏర్పాటుచేయాలి :కలెక్టర్ ప్రశాంతి.



భీమవరం జనవరి 12 ప్రభాతవార్త : రానున్న సాధారణ ఎన్నికల సంధర్భంగా సమగ్ర అంతర్ జిల్లాల చెక్ పోస్టులు రెండు రోజుల్లోగా ఏర్పాటు చేసి 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరు ఛాంబర్లో సమగ్ర అంతర్ జిల్లాల చెక్ పోస్టులు ఏర్పాట్లు పై జిల్లాలో జిల్లా యస్పి కార్యాలయం నుండి జిల్లా యస్ పి యు.రవిప్రకాష్, వివిధ మండలాలు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ను జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించడానికి జిల్లాలో ప్రస్తుతం ఐదు చెక్ పోస్టులు రెండు రోజుల్లో ఏర్పాటు చేసి 24 గంటలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో యలమంచిలి మండలం చించినాడ, భీమవరం మండలం లోసరి, పెనుగొండ మండలం సిద్ధాంతం, ఆకివీడు మండలం దుంపగడప, తాడేపల్లిగూడెం మండలం పెద తాడేపల్లిలో మొత్తం అయిదు చెక్ పోస్టులు ప్రస్తుతం ఏర్పాటు చేయాలన్నారు. రెవిన్యూ, పోలీసు, జిఎస్టీ, సెబ్, ఎక్సైజ్, అటవీశాఖ , రవాణా శాఖ అధికారులు, సిబ్బందిని ఈ చెక్ పోస్టులలో నియమించాలన్నారు. లిక్కరు, నగదు, బహుమతులు, ఎలక్షన్స్ సమయంలో పంచే ఉచిత పంపిణీ వాహనాలు తనిఖీలు చేసి సామాగ్రిని సీజ్ చేయాలన్నారు. ఈ అయిదు సమగ్ర అంతర్ జిల్లా చెక్ పోస్టులు రెండు రోజుల్లో ప్రారంభించి 24 గంటలు పని చేసేలా చూసి, ప్రతి శనివారం జిల్లా కలెక్టరు కార్యాలయంకు పూర్తి స్థాయిలో నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి జిల్లా యస్పి యు.రవిప్రకాష్, జిల్లా కలెక్టరు ఛాంబరు నుండి డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెవి అప్పారావు, ఎలక్షన్ తహశీల్దారు వై దుర్గా కిషోర్, డిప్యూటీ తహశీల్దారు యం సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఏట్లో కూలిన కొత్త ఏటిగట్టు



నరసాపురం పట్టణంలో క్రుంగిన ఏటుగట్టు ప్రాంతాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు.
ఏటిగట్టు కృంగిన ప్రాంతంలో మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించిన చీఫ్ విప్ ముదునూరి... ప్రభాతవార్త

- ఎన్నికల ముందు ముదునూరికి ముప్పు
- నాడు మాధవ్ ముందే హెచ్చరిక
- పొన్నపల్లి వాసుల ఆందోళన



**ప్రభాతవార్త... నరసాపురం:** నరసాపురం పొన్న పల్లి ఏటిగట్టు బుడ్డిగ వారి రేవు దాటిన తర్వాత గోదాట్లోకి కుప్పకూలింది. ఏటిగట్టు పడిపోయిన వెంటనే పనులు చేపట్టినా పనుల నాణ్యత పై ఆరంభంలోనే మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు రాయిలో నాణ్యత లేదని సున్నపు రాళ్లను వేస్తున్నారని ఎలాగైతే గట్టు కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. దీనిపై ఆయన తీవ్ర విమర్శలు కూడా చేశారు. ఇటీవల ఆచంటలో జరిగిన తెలుగుదేశం పార్టీ బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు కూడా ఈ ఏటి గట్టు నిర్మాణంపై విమర్శలు చేశారు. అవినీతి ఆరోపణలను ఆయన బాహాటంగానే విమర్శించారు. ఈ నేపథ్యంలో ఏటుకట్టు కూలిపోవడం వారి విమర్శలకు అద్దం పట్టినట్లు అయ్యింది. దేవాలయం నుండి బుడ్డిగ వారి రేవు దాటి వలకట్లు ఎదురు వరకు గట్టు బాగున్న ఆ పాయింట్ లో మాత్రం 20 మీటర్లు పైగానే కూలిపోయింది. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పనిలో నాణ్యతను ప్రశ్నిస్తూ ఏటిగట్టు కూలిపోవడం ముదునూరికి ఇబ్బందే. దీనిపై ఆయన తక్షణమే చర్యలు చేబడతారు. అయితే సంఘటన జరిగిన వెంటనే బండారు మాధవ నాయుడు నాయకర్ కొవ్వలి నాయుడు సిపిఎం నాయకులు కౌరు పెద్దిరాజు త్రిమూర్తులు తదితరులు ఏటిగడ్డపై తీవ్ర ఆందోళన చేశారు. మరోవైపు పొన్నపల్లి వాసులు కూడా తమ ఇళ్లకు ప్రాణాలకు ఇదే నా భద్రత అని ప్రశ్నించారు . కూలిన ఏటిగట్టు నియోజవర్గంలో ప్రతిపక్షాలకు మంచి హాట్ టాపిక్ గా మారింది.



## జనంలోకి జనసేన కార్యక్రమం......



భీమవరం జనవరి 12 ప్రభాతవార్త :జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో తో జనసేన టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం 27వ వార్డు నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు ,పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకర రవి నాయకులు పాల్గొన్నారు.చంద్రశేఖర్ గ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన- తెలుగుదేశం పార్టీ లు కలసి ఏర్పాటు చేసే ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే పథకాలు ప్రజలకు వివరిస్తూ ఈ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ప్రజలను ఎంత ఇబ్బందికి గురించేస్తుందో వివరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వానపల్లి సూరిబాబు, విజ్జురోజుతు రాఘవులు,దారపురెడ్డి త్రివిక్రమ్, లంకి చిన్ని , కాళీ శేఖర్ ,ఉండవల్లి శ్రీను , అప్పారావ్,రామాయణం శ్రీనివాస్,తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి చిన్ని , విజ్జిరోతి ధర్మేంద్ర,, మైలాబుత్తుల ఐజాక్ బాబు వార్డు ప్రెసిడెంట్ బాడ రమణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏటి గట్టు అవినీతిపై ఆందోళనకు సిద్ధం

### - వర్షాకాలంలో మొత్తం కొట్టుకుపోతుందేమో - మాధవ నాయుడు విమర్శలు

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పట్టణం గోదావరి ఏటిగట్టు నాణ్యత లోపం కారణంతో ఏటిగట్టు జారిపోయిందని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. రూ. 26.32 కోట్లతో పోన్నపల్లి ఏటిగట్టు పనులు గత ఆరు నెలల కిందట మొదలు పెట్టడం జరిగింది, అప్పుడే ఏటిగట్టు పనులు నాణ్యత లేదని చెప్పిన ఇటు ప్రభుత్వం గానీ అటు అధికారులు కానీ పట్టించుకోలేదని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. ప్రజలకు జీవితాలకు రక్షణ వుండాల్సిన అధికారులు ఎమ్మెల్యేకు కొమ్ముకాయటం రాజ్యాంగ వ్యవస్థ కే మచ్చ అని అన్నారు. గతంలో తిరస్కరించిన రాయిని తెచ్చి పనుల్లో వాడుతున్నారని మొర పెట్టుకున్న అధికారులు కూడా పట్టించుకోకపోవడం బట్టే ఎమ్మెల్యే ప్రసాద్ రాజు అధికారులను మేనేజ్ చేశారో ప్రజలకు అర్దం అవుతుందని మాధవ నాయుడు అన్నారు. వర్షాలు, వరదలు లేని సమయంలోనే ఏటిగట్టు కొట్టుకు పోతుంటే వరదలు సమయంలో ఏటి గట్టు పరిస్థితి పై ప్రజలు ఆందోళనలో వున్నారని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసి సంబంధిత అధికారులను సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఏటిగట్టు పనులు అవినీతి కి సృష్టికర్త అయిన స్థానిక ఎమ్మెల్యే ప్రసాద్ రాజు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మాధవ నాయుడు డిమాండ్ చేశారు.



## సమన్వయకర్తగా ఉంటూనే...విజయం సాధిస్తా...!



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గుర్వాయిగూడెంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. నియోజకవర్గం ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సమన్వయకర్తగా అందరిని సమన్వయపర్చుకుంటూ ప్రజలతో మమేకమై విజయం సాధించి సీఎం జగన్‌కుకానుకగా ఇస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ తనను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ప్రజాసేవలో నిమగ్నమై నియోజకవర్గాన్ని సీఎం జగన్ సహకారంతో వారి ఆశీస్సులతో అభివృద్ధి చేస్తానన్నారు. పార్టీలో విభేదాలు, అసంతృప్తులు గురించి మాట్లాడుతూ టీ కప్పులో తుపాను వంటిదని ఛమత్కరించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపొందడం ఖాయమని, వైనాట్ 175 అంటూ అందులో తాను కూడా భాగస్వామిని అవుతానన్నారు. విలేఖర్ల సమావేశంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మద్ది ఆలయ మాజీ ఛైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, మండవల్లి సోంబాబు, మేడవరపు విద్యాసాగర్, బీవీఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి సంస్కృతికి అద్దం సంక్రాంతి



నరసాపురం రూరల్ ప్రభాతవార్త :తరతరాలుగా ఆచరిస్తున్న సాంప్రదాయాలు నేటి యువతకు తెలిసే విధంగా మన సాంస్కృతి సాంప్రదాయాలు ను పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మండలంలోని సారవ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కైలా లావణ్య సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన రంగు రంగుల రంగవల్లిలను ఆయన వీక్షించారు. సాంప్రదాయముగా భోగిమంటను వెలిగించి కార్యక్రమ ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మహిళలు సంక్రాంతి సాంప్రదాయాలను అనుసరిస్తూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలను జరుపు కోవడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత సంస్కృతి సాంప్రదాయాలు నేటి యువతకు తెలిసేలా వాడవాడలా నిర్వహించాలని ఆయన అన్నారు. చెడు మీద మంచి విజయము సాధించినట్టుగా చెప్పుకొనుచు దానికి ప్రతిగా ఉమ్మడి కుటుంబాలు లో ఇలాంటి పండుగలను సంతోషకరంగా జరుపుకునే వారిని అన్నారు. భోగి మంటలు గొబ్బెమ్మలు రంగవల్లులు వంటివి నేటి తరాల వారికి దూరమవు తున్నాయని ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమమును ప్రోత్సహించి నిర్వహించటం జరుగుతుందని ఆయన అన్నారు. పెద్దలపట్ల గౌరవం కుటుంబ సభ్యులతో మెలిగే సంస్కరణలు పూర్వం నుండి ఉన్న మన సాంస్కృతిక సాంప్రదాయాలు ప్రస్తుత సమాజానికి తెలిసే విధంగా పశువులను, పనిముట్లను పూజించటం పంటలు ప్రాముఖ్యత తెలపాలన్నారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగుల నింపాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు. అనంతరం రంగవల్లి పోటీల్లో గెలుపొందిన ముత్యాల కనిష్క, గన్నాబత్తుల మణీ దుర్గ పి నాగలక్ష్మి, జి భవాని, మల్లుల సింధు లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఎంపీపీ మైలా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, దొంగ మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ కైలా లావణ్య సతీష్, ఎంపీటీసీ లక్ష్మీ దుర్గ శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ క డ లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.





## కార్పొరేషన్ లో కన్నుల పండుగగా

# సంక్రాంతి సంబరాలు



**ప్రభాతవార్త-ఏలూరు :** ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను కన్నుల పండుగగా నిర్వహించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు, కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, కార్పొరేటర్లు అధికారులు సిబ్బంది సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలో పాల్గొన్నారు. కార్యాలయ ఆవరణలో గంగిరెద్దులు, హరిదాసులు, బుడబుక్కల వాళ్లు వాయిద్యాలను వాయిస్తూ సందడి చేశారు. మెప్మా సిబ్బంది పాయసం, అరిసెలు, సున్నుండలు, ఇతర పిండి వంటకాలను తయారు చేసే ప్రదర్శించారు. కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందర్నీ ఆకర్షించింది. కార్యాలయ ఆవరణ మొత్తాన్ని ఉద్యోగులు రంగవల్లులతో నింపేశారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. తొలుత కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విష్ణుమూర్తికి మేయర్ దంపతులు పూజలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను నగర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అందరి ఇల్లు సిరి సంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. నగర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ నగర ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. ఏలూరును సుందర నగరంగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, అదనపు కమిషనర్ బాపిరాజు, డిప్యూటీ కమిషనర్ రాధ, కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు, కల్వకొల్లు సాంబ, జజ్జవరపు విజయనిర్మల, అన్నపనేని భారతి రవి, మునగాల కేదారేశ్వరి జగదీష్, మెప్మా పీడీ ఇమ్మానియేల్, పిఓ కృష్ణమూర్తి, సెక్రటరీ ప్రభుదాసు, మున్సిపల్ ఎస్ఈ, ఏంఇ, డిఈలు, ఏఈలు, సిఓలు, ఆర్పిలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కనుమరుగవుతున్న సంక్రాంతి సాంప్రదాయాలు

చాట్రాయి, జనవరి11, ప్రభాతవార్త : సంక్రాంతి సాంప్రదాయాలు రోజురోజుకీ కనుమరుగు అవుతున్నాయి. గతంలో ధనుర్మాసం మొదలు అయిన నాటినుండి ధనస్సు పట్టి భక్తులు నగర సంకీర్తనలు చేస్తూ కోదండ రాముని సంకీర్తనలు పాడుతూ వీధివీధికి తిరుగుతూ ఉండేవారు. దీనికి తోడు ఉదయాన్నే హరిదాసులు సాంప్రదాయమైన దుస్తులు ధరించి హరినామ సంకీర్తనలు చేస్తూ వీధుల్లో తిరుగుతుంటే సందడి వాతావరణం నెలకొనేది. అదేవిధంగా ఇళ్ళ ముందు సంక్రాంతి ముగ్గులు పోటీపడి మరీ వేసి గొబ్బెమ్మలు పెట్టడం ఏ వీధికి వెళ్ళినా దర్శనమిస్తూ ఉండేవి. దీంతో సంక్రాంతి సందడి సంప్రదాయాలు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా కనపడుతూ ఉండేవి. కానీ ఈ రోజుల్లో హైటెక్ యుగంగా మారిపోవటంతో రాను రాను సంక్రాంతి సాంప్రదాయాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. ముగ్గులు తో పాటు గొబ్బెమ్మలు కూడా రోజురోజుకీ తగ్గిపోతున్నాయి. నగర సంకీర్తన కూడా నామమాత్రంగా కొన్ని గ్రామాల్లో జరుగుతోంది. మారిన ట్రెండ్ కు అనుగుణంగా హరిదాసులు కూడా ద్విచక్ర వాహనాల మీద అలంకరణ చేసుకొని మైకులు పెట్టుకుని భక్తి గీతాలు పెట్టి ఇళ్ళ ముందుకు తిరుగుతున్నారు. ధనుస్సు పట్టిన నాటినుండి 30 రోజులు పాటు ముగ్గులు సంక్రాంతి సంప్రదాయాలతో కళకళలాడాల్సిన



గ్రామాలు నామమాత్రపు కళతో దర్శనమిస్తున్నాయి.

## షోకాజ్ . నోటీసు లను భోగిమంటల్లో వేసిన అంగన్వాడీలు



అత్తిలి – జనవరి 12( ప్రభాత వార్త ): తమ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ అత్తిలి లో అంగన్వాడీలు చేస్తున్న చేస్తున్న 32 వ రోజుకు చేరింది. అంగన్వాడీలకు ఇచ్చిన నోటీసులను రాకెట్లు గా చేసి చెవిలో పెట్టుకుని భోగి మంటల్లో వేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే . రాజరామమోహన్ రాయ్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం ఆమోదించాలని కోరారు .మండల కార్యదర్శి కర్రి ధర్మేంద్ర , రైతు సంఘ నాయకుడు కేతా గోపాలన్ అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీలు

అత్తిలి – జనవరి 12( ప్రభాత వార్త):తణుకు మండలం మండపాక గ్రామం పంచాయతీ వద్ద జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు, మండపాక గ్రామ సర్పంచ్ జానా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు విడివాడ రామచంద్ర రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల అధ్యక్షులు చిక్కాల వేణు, మండపాక గ్రామ వైస్ ప్రెసిడెంట్ వట్టికూటి శివ నాగ ప్రసాద్ , మండపాక గ్రామ పంచాయతీ బోర్డు మెంబర్స్, జనసేన పార్టీ మండపాక గ్రామ అధ్యక్షులు జాన శ్రీనివాస్ జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# రేలంగిలో ముగ్గుల పోటీలు

అత్తిలి – జనవరి 12( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఇరగవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశి,రేలంగి గ్రామం జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి అబ్బులు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు విడివాడ రామచంద్ర రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కట్నం విశాలి, రేలంగి గ్రామం జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ పోనేటి ప్రభు, మంగిన శ్రీనివాస్, పసుపులేటి గణేష్, మణికంఠ, చేగొంటి హరిబాబు, సర్దే పండు, యడ్లపల్లి ఆనంద్, కోయిట ప్రకాష్ పాల్గొన్నారు.

# ఏటిగట్టును పరిశీలించిన నాయకర్



నరసాపురం ప్రభాతవార్త నరసాపురం నియోజకవర్గం నరసాపురం పట్టణం పొన్నపల్లిలో కొత్తగా కట్టిన గోదావరి ఏటిగట్టు కొట్టుకుపోయిన కారణంగా ఘటనా స్థలానికి చేరుకుని ఏటి గట్టును పరిశీలించి తీరప్రాంత ప్రజలకు ధైర్యం చెప్పిన నరసాపురం నియోజకవర్గ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీలు

అత్తిలి – జనవరి 12( ప్రభాత వార్త):తణుకు మండలం మండపాక గ్రామం పంచాయతీ వద్ద జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు, మండపాక గ్రామ సర్పంచ్ జానా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు విడివాడ రామచంద్ర రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల అధ్యక్షులు చిక్కాల వేణు, మండపాక గ్రామ వైస్ ప్రెసిడెంట్ వట్టికూటి శివ నాగ ప్రసాద్ , మండపాక గ్రామ పంచాయతీ బోర్డు మెంబర్స్, జనసేన పార్టీ మండపాక గ్రామ అధ్యక్షులు జాన శ్రీనివాస్ జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్ పోస్టు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

చాట్రాయి, జనవరి 12, ప్రభాతవార్త ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను శుక్రవారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించి వాహన తనిఖీ లను పర్యవేక్షించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అంతరాష్ట్ర అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్ట్ వద్ద విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయాలని అక్రమ రవాణా ను అరికట్టాలని ఆదేశించారు.చెక్ పోస్ట్ వద్ద స్వయముగా వాహన తనిఖీలను పర్యవేక్షించిన ఆమె విధి నిర్వహణ ఉన్న సిబ్బందికీ ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఏదైనా అనుమానాస్పద వ్యక్తుల యొక్క కదలికలను గాని వస్తువులను గాని తరలించే సమయంలో తగిన జాగ్రత్తలను సిబ్బంది తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.రానున్న ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లుగా



తెలియ చేసినారు ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి రానున్న ఎన్నికలు ప్రశాంతంగా ప్రజలు స్వేచ్ఛగా నిర్భయముగా వారి యొక్క ఓటు హక్కు వినియోగించుకునే లాగా పోలీస్ సిబ్బంది విధి నిర్వహణ చేయాలని సిబ్బందికి తగిన సూచనలు సలహాలు దశ దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు రూరల్ సీఐ బాల సురేష్ బాబు ఎస్సై స్వామి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సంక్రాంతి కానుక అందజేస్తున్న జనసేన బివి రావు

కైకలూరు జనవరి 12 (ప్రభాతవార్త) కైకలూరు పట్టణంలోని శ్రీ శ్యామలాంబ ఆలయ వద్ద కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త సిపి బివి రావు పేద ప్రజలకు సంక్రాంతి కానుక గా తొమ్మిది రకాల నిత్యావసర సరుకులతో కూడిన బహుమతిని సుమారుగా 750 పైబడి సంచులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్రాంతి కానుకను అందించలేకపోయినప్పటికీ జనసేన పార్టీ తరఫున కైకలూరులో పేద ప్రజలకు సంక్రాంతి కానుకను నాలుగు మండలాల్లో నేడు 3,4 రోజుల్లో అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఏలూరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు, దెందులూరు అసెంబ్లీ ఇంచార్జ్ ఘంటసాల విజయలక్ష్మి , టిడిపి నాయకులు వీరమల్లు నరసింహారావు,



వీరాబత్తిన సుధ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల విజయోత్సవం

నిడదవోలు జనవరి 12 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె విజయవంతం కావడంతో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రేఖ భాస్కరరావు మాట్లాడుతూ సమ్మె సందర్భంగా ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని వివరించారు తమ పోరాటం ద్వారా మున్సిపల్ కార్మికుల 15 వేల వేతనాన్ని, 21వేలు వేతనంగా మార్చామని, దీనితో రేపు



లో ఫిట్మెంట్ కనీసం 30శాతం ప్రకటిస్తే 6వేలు వేతనం కార్మికుడికి పెరుగుతుందని, హెవీ,లైట్ వెహికల్ డ్రైవర్లకు 24 వేల రూపాయల వేతనం వచ్చేలా చేశామని అన్నారు.

# కోడిపందాలు పేకాటలపై ఉక్కుపాదం

### పందేల బరులను ధ్వంసం చేసిన ఎస్ఐ సిబ్బంది రెవెన్యూ అధికారులు



ఆగిరిపల్లి జనవరి 12 ప్రభాతవార్త :మండల పరిధిలోని చిన్నగిరిపల్లి తోటపల్లి లలో కోడిపందాల కు ఏర్పాటుచేసిన బరులను ఎస్సై ఎన్ చంటిబాబు ,సిబ్బంది, రెవెన్యూ అధికారులు పవన్ లు ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎస్పీ మేరీ ప్రశాంతి డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ సీఐ బాల సురేష్ఆదేశాల మేరకు రెవిన్యూ సిబ్బందితో కలిసి బరులు ధ్వంసం చేయడం జరిగిందన్నారు. మండలంలో పండగ మూడు రోజులు కోడి పందాలు పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సంక్రాంతి పండగ సాంప్రదాయ పద్ధతిలో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆయన కోరారు.

## వైభవంగా కూడర్రై ఉత్సవం

ఆగిరిపల్లి జనవరి 12 ప్రభాతవార్త: స్థానిక శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కూడారై ఉత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. చెప్పురా సుప్రభాత సేవ నిత్య ఆరాధనలు స్వామివారికి గోదాదేవికి విశేష స్నపన అలంకరణ అర్చన తిరుప్పావై సేవా కాలం 108 గంగాలములలో విశేష ప్రసాద నివేదన నిర్వహించారు. అనంతరం వాసవి మహిళా మండలి భక్త బృందం తిరుప్పావై విష్ణు సహస్రనామ పారాయణలు నిర్వహించారు. ఈ కార్యక్రమములు ఆలయ ఈవో ఎన్ భవాని పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేషుబాబు జి అనంత కృష్ణ లీలా మనోహర్ ప్రసాద్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## బిసి లకు పెద్దపీట వేసింది టిడిపియే





ఆరిమిల్లి . అత్తిలి – జనవరి 12( ప్రభాత వార్త ):అత్తిలి గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీలు శ్రమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే పార్టీ గత 40 ఏళ్లుగా పనిచేస్తోందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా దేశంలోనే మొదటిసారిగా 'బీసీలకు రక్షణ చట్టం' తెచ్చి వారికి అన్ని విధాలా అండగా నిలవాలని తెలుగుదేశం నిశ్చయించుకుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ వారికి ఎన్నో పథకాలు పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి అనేది లేకుండా రాష్ట్రాన్ని అధోగతి మాయం చేసిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ కి చెందిన బీసీ నాయకుల పై దాడి చేశారని అన్నారు, 56 కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి ఏ ఒక కార్పొరేషన్ కు ఒక్క రూపాయిలు కూడా ఇవ్వలేదని అన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు,. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి. దొమ్మేటి వెంకట సుధాకర్ ,రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కడలి గోపాలరావు,రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కన్వేర్నర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పాలవలస తులసీరామ్, రాష్ట్ర దేవాంగ సాధికార కమిటీ కన్వీనర్ బీరక ప్రసాద్,తణుకు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్ , అత్తిలి మండల అధ్యక్షులు ఆనలా ఆదినారాయణ, అత్తిలి మండల బీసీ సెల్ అధ్యక్షులు వరి శ్రీను, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కొరుపల్లి హరి, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## రేలంగిలో ముగ్గుల పోటీలు

అత్తిలి – జనవరి 12( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఇరగవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశి,రేలంగి గ్రామం జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి అబ్బులు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు విడివాడ రామచంద్ర రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కట్నం విశాలి, రేలంగి గ్రామం జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ పోనేటి ప్రభు, మంగిన శ్రీనివాస్, పసుపులేటి గణేష్, మణికంఠ, చేగొంటి హరిబాబు, సర్దే పండు, యడ్లపల్లి ఆనంద్, కోయిట ప్రకాష్ పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు.

నిడదవోలు జనవరి 12 (ప్రభాతవార్త) : రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు అధ్వర్వంలో పట్టణంలోని బాలాజీ నగర్ సచివాలయం వద్ద ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు. ఈ సందర్భంగా మహిళలకు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించారు. రోటరీ డిస్ట్రిక్టు ఎక్స్టెంషన్ చైర్ పర్సన్ గోపిరెడ్డి శ్రీనివాస్ రేఖ దంపతులు ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



విజేతలకు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు మాట్లాడుతూ సంక్రాతి ముగ్గులు మన ఇళ్లకు పండుగశోభను తెచ్చి అలంకారంగా ఉండి ఆహ్లాదం కల్గిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి శివకుమార్,ప్రోగ్రామ్ కోర్డినేటర్ గొన్నాబత్తుల రామారావు, పొన్నాసుబ్రహ్మణ్యం, తుట్ట గుంట దీపక్ , ఎండి ఫయజ్ , చిలకల మల్లికర్జునరావు,మరియు పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# పొన్నపల్లి ఏటిగట్టు పనులపై దర్యాప్తు జరపాలి

ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం జనవరి 12 పట్టణంలో పొన్నపల్లి ప్రాంతంలో గోదావరి గట్టు కుంగిపోయి అండాలుగ జరిగింది గత సంవత్సరం ఇదే గట్టు గోదావరి వరదలకు కుంగిపోయి పొన్నపల్లి ప్రాంతంలో ప్రజానీకం భయం గుప్పెట్లో జీవించారు ఆ సందర్భంగా ప్రభుత్వం గోదావరి గట్టును ప్రతిష్టం చేయాలని 28 కోట్లు టెండర్ ని పిలవడం జరిగింది మరి గోదావరి క గట్టును ప్రతిష్టం గా నిర్మాణం చేయడంలో నాణ్యత ప్రమాణాలు లోపించటం వల్ల రాళ్లతో నిర్మించిన గోదావరి టు కుంగిపోవటం జరిగింది. దీనిపై సిపిఎం పార్టీగా గోదావరి గట్టు నిర్మాణంలో ప్రభుత్వం నుండి తీవ్రమైన వైఫల్యం వల్ల ఇందులో కాంట్రాక్టులు అధికారులు సంబంధిత ప్రభుత్వ భాగస్వాములు అవినీతికి పాల్పడుతున్నారని అనుమానాలు రేకెత్తిస్తున్నాయని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని గోదావరి గట్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేని పక్షంలో వరదలు వచ్చినప్పుడు ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని ఇట్లాంటి చర్యలను సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తూ గోదావరి గట్టుని పునర్నిర్మానం చేయాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దరాజు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తు లు పట్టణ కమిటీ సభ్యులు పొగాకు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

ఏటిగట్టు పనులు పూర్తిగా కాకుండా కూలిపోవడం ప్రభుత్వ పనితీరుకు అర్థం పడుతుంది. దీనికి స్థానిక నాయకులు ఏం సమాధానం చెబుతారు. కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలి. అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలుగుదేశం పార్టీ నాయకులు కొవ్వలి రామ్మోహన్రావు డిమాండ్. దీనిపై పోరాటం చేస్తాం. ప్రభాతవార్త నరసాపురం





## హుబ్లీకి నరసాపురం నుండి రైలు ప్రారంభం

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం నుండి కర్ణాటక రాష్ట్రం హుబ్లీ వెళ్లే ఎక్స్ప్రెస్ ట్రైన్ (17225) ను కేంద్ర టూరిజం శాఖ మంత్రి కిషన్ రెడ్డి గుంటూరు నుండి వర్చువల్ గా ప్రారంభించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శాసన మండలి సభ్యులు కవురు శ్రీనివాస్ తో కలిసి నరసాపురం రైల్వే స్టేషన్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసాపురం రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ గతంలో ఈ ట్రైన్ విజయవాడ నుండి బయలుదేరి వెళ్లేదని ఇప్పుడు నరసాపురం నుండి పొడిగించడం జరిగినదని ఆయన అన్నారు. ఇది మారుమూల ప్రాంతమైన నరసాపురం తీర ప్రాంతం ప్రజల చిరకాల కోరిక అని ఆయన అన్నారు. ఇక్కడ నుండి కర్ణాటక వెళ్లాలంటే నరసాపురం నుండి విజయవాడ వెళ్లి ట్రైన్ మారవలసి ఉండేదని అన్నారు. నరసాపురం నుండి అనేక ట్రైన్లు నడుస్తున్నప్పటికీ ప్రజల





ఆకాంక్ష మేరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఈ ట్రైన్ ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రాంతం ప్రజలు కోరిక నెరవేరునందుకు భారత ప్రధాని నరేంద్ర మోది కి కోనసీమ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. నరసాపురం కు డబుల్ లైన్ వేయటం వల్ల అనేక ఎక్స్ప్రెస్ ట్రైన్లు అందుబాటులోకి వచ్చేయని అన్నారు. ఈ సంవత్సరం రూ:27 కోట్లు నరసాపురం రైల్వే స్టేషన్ ఆధునీకరించడానికి నిధులు మంజూరు అయ్యేయని అన్నారు. ఇక్కడనుండి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ స్టేషను సుందరీ కారణంగా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో నరసాపురం నుండి విశాఖపట్నంకు వెళ్ళుటకు ట్రైను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలను కలుపుతూ కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పనులు నత్త నడకన సాగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఈ పనులు కూడా పూర్తయ్యేలా కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస్ మాట్లాడుతు నరసాపురంకు డబల్ లైన్ అభివృద్ధి చేయటం వలన కొత్త ట్రైన్లు వేసి ప్రయాణికులకు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్ళుటకు ఈజీ అవుతుందని ఆయన అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోది రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో దేశం, రాష్ట్రం అభివృద్ధిలో ప్రయాణిస్తున్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, ఏ డి ఆర్ ఎం శ్రీనివాసరావు, సీనియర్ డిసిఎం వి .రాంబాబు, నరసాపురం స్టేషన్ సూపర్డెంట్ దివాకర్, నార్ని తాతాజీ, కోమటి రవి కుమార్, పులపర్తి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఉన్నత చధువులు చదవటమే అంబేద్కర్ కు ఘననివాళి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జనవరి 12 ప్రభాతవార్త : పిల్లలను ఉన్నత చదువులు చదివించడమే మనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఇచ్చే గౌరవం అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో భాగంగా శుక్రవారం స్థానిక యస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కళాశాలలో నిర్వహించిన సామాజిక సమతా సంకల్పం మహెూత్సవానికి జిల్లా కలెక్టరు పి ప్రశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి . ఉన్నత విద్య ద్వారానే అన్నింటిని సాధించుకోగలమని, పిల్లలకు తప్పనిసరిగా ఉన్నత చదువులుచదివించాలన్నారు. అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలు అన్ని ప్రాంతాల్లో కనిపిస్తాయని, కారణ జన్మనులుగా ఉంటారన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి అంబేద్కర్ ఐడియాలజీ అందరికీ తెలియజేసేలా విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లె%శీ% ఆనంద ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా యుఎన్ఓ ప్రకటించడం, వారు మన గడ్డపై జన్మించడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి విజయవాడ లో దేశంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహం ను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గం లో నడుస్తూ సమాజానికి మార్గదర్శకం గా నిలవాలని విద్యార్థులకు సూచించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ మన దేశంలో అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కృషి చేసిన మహానుభావులని,అటువంటి మహనీయుని స్ఫూర్తి గా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో 125 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన ఆ స్థలం రాబోవు కాలంలో మంచి పర్యాటక స్థలంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న మాట్లాడుతూ భారత దేశం లో ఎక్కడా లేని విధంగా



ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో 125 అడుగుల ఎత్తుగల మన భారత రాజ్యాంగం నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని సుమారు రూ.450 కోట్లు ఖర్చు చేసి స్థాపించారని తెలిపారు. ముఖ్యమంత్రి అంబేద్కర్ స్ఫూర్తి తో అట్టడుగు వర్గాల వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారని, పేద విద్యార్థులను విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి తోడ్పాటు ను అందిస్తున్నారు. భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు లో భాగంగా సామాజిక సమతా సంకల్పం కార్యక్రమం భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ ను స్మరించుకుంటూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. శ్రీనివాసులు రాజు, యంబిసి చైర్మన్ పెంద్ర వీరన్న, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ వెంకట రమణ, డిఆర్డిఏ పిడి యన్ వియస్ ప్రసాద యాదవ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగ సాయి, జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్లు జిల్లెళ్ళ సత్య సుధామ, సిహెచ్ మంగరాజు, పొన్నమండ బాలకృష్ణ, నాయకులు సోడదాసి జయపాల్, డా.కొల్లాటి చిన్ని పెద్దిరాజు, కలిగితి క్రిస్టోఫర్ రాజు, ఉన్నమట్ల ముని బాబు, తాడిపర్తి సంపతరావు, గంటా సుందర కుమార్, కోనా జోసెఫ్, కె రాజారావు, కెప్టెన్ డా. వీరయ్య, శ్రీకర్ బాబు, సోడదాసి గంగయ్య, తదితర నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో చేరికలు

పోడూరు, జనవరి-12, ప్రభాతవార్త: పెనుగొండ గ్రామానికి చెందిన ఖండవల్లి బాబురావు గారి ఆధ్వర్యంలో సుమారు 50 మంది తెలుగుదేశం కార్యకర్తలు తూర్పుపాలెం క్యాంపు కార్యాలయం నందు మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షులు, ఆచంట శాసన సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు సమక్షంలో వైకాపా లో శుక్రవారం చేరారు. వీరిని శ్రీరంగనాథరాజు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు



మాట్లాడుతూ .రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సమస్యపరిష్కారానికై అంగన్వాడీలు కోటిసంతకాలసేకరణ




భీమవరం జనవరి 12 ప్రభాతవార్త :అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కోటి సంతకాల సేకరించడం జరిగింది. భీమవరం శుక్రవారం ఉదయం 10 గంటలకు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో 32వ రోజు నిరవధిక దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి కళ్యాణి ఉపాధ్యక్షులు హసీనా మాట్లాడుతూ అంగన్వాడీలు 32 రోజులుగా ఆకలి బాధలతో కన్నీరుతో సమ్మె కొనసాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా చర్చల్లో సమస్యలు సఫలం కావాలన్నారు. ఆడపడుచులు కన్నీరుతో ఉ ండకూడదు నేను ఉన్నాను నేను కన్నాను అని చెప్పిన జగన్ సంక్రాంతి పండగ రోజున ఆడపడుచులు కన్నీరుతో ఉండకుండా వాళ్ల కనీస వేతనం తెలంగాణ కన్నా వెయ్యి పెంచుతున్న నామిని నిలబెట్టుకుని గ్రాడ్యుటి అమలు చేసి పండుగ రోజున కుటుంబాలతో సంతోషంగా గడిపేటట్టుగా చర్చల్లో సఫ్లికృతం చేయాలన్నారు. లేనియెడల మరింత ఉధృతంగా సమ్మె కొనసాగిస్తామన్నారు. వెల్ఫర్ పార్టీ ఆఫ్ ఇండియా ఎండి మున్నార్ కమల్ పాషా బార్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు న్యూటన్ బాబు సంఘీభావం తెలిపి మాట్లాడారు. పిల్లలను తండ్రి ఏ రకంగా చూసుకుంటాడు అలాగే జగన్ మనకి కుటుంబానికి పెద్ద,ఆ రకంగానే జగన్ కూడా మన సమస్యలు చూసుకోవాలి అన్నారు. సోకాజ్ నోటీసులు ఇంటి గుమ్మాలు నీకు అంటించినంతనే ఉద్యమాలు తీయడానికి ప్రభుత్వానికి ఇటు వంటి హక్కు లేదని అన్నారు నోటీసులకి సంతకాలు పెట్టి తీసుకుంటే తప్ప అంగనవాడి ఉద్యోగాలు తీయటానికి ప్రభుత్వం ఎటువంటి హక్కు లేదన్నారు. ఇప్పటికైనా అంగన్వాడి సమస్యల పట్ల పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జేఎన్వి గోపాల్, అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జి విజయలక్ష్మి, శాంతకుమారి, దుర్గ వెంకటలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిని దర్శించిన వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ని శుక్రవారం చింతలపూడి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు స్వాగతం పలికారు. మద్ది ఆలయం వద్దకు చింతలపూడి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పలువురు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి, విజయరాజుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు మడవల్లి విజయసారథి (సోంబాబు), బీవీఆర్.చౌదరి, మేడవరపు విద్యాసాగర్, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, చింతలపూడి ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు జానకీరెడ్డి, మాజీ చైర్మన్ మేడవరపు అశోక్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్‌పర్సన్ కీసరి సరిత వియభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, రాఘవరాజు, ఆదివిష్ణు, చిప్పాడ వెంకన్న, మల్నీడి బాబి, పలువురు సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.



# మున్సిపల్ పార్కులో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్కులో ఆరోగ్య అభిలాషులు ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పార్కులో యోగా, నడక, జిమ్, వ్యాయామం చేయడంతో పాటు షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు సంయుక్తంగా 2024 సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మహిళలు రంగవల్లులు, భోగి మట, సంక్రాంతి పిండి వంటలతో కుల, మతాలకతీతంగా వయస్సు తారతమ్యం లేకుండా అందరూ ఉల్లాసంగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భోగి మంట చుట్టూ తిరుగుతూ పాటలు పాడి నృత్యాలు చేశారు. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. తొలుత భోగి మంటను అల్ప్యాండ& క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు పెన్మెత్స రంగరాజు, కార్యదర్శి నంబూరి రామచంద్రరాజు వెలిగించి సంబరాలను ప్రారంభించారు. గోరింట విజయరామరాజు, పెన్మెత్స వెంకటపతిరాజు, ముదునూరి నరసింహరాజు, దండు ధనరాజు, బోడా సత్యనారాయణ, ఆర్టీవో ఎండి.మాధవి, కాకర్ల వీరభద్రరావు, శాంతి, శైలజ, రోజా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పెనుమంట్ర, జనవరి–12, ప్రభాతవార్త:: కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల ను ప్రజలందరికీ తెలియజేయాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహిస్తున్నారని మండల బిజెపి అధ్యక్షులు ముచ్చర్ల నాగ సుబ్బారావు అన్నారు. ఆచంట మండలం లోని పెదమల్లం, కరుగోరిమిల్లి గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 సంవత్సరానికి భారతదేశం ప్రపంచ అగ్రగామిగా విలసిల్లాలనే సంకల్పంతో ప్రధాని శ్రీ నరేంద్ర మోడి దేశ సర్వతోముఖాభివృద్ధి కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అందుకోసమే కేంద్ర పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే ధ్యేయం తో ప్రతి గ్రామం లోనూ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల ను సంబంధిత అధికారులు ప్రజలకు వివరించి చెప్పారు. ఉజ్వల గ్యాస్ లబ్ధిదారులకు సిలిండర్ గ్యాస్ పొయ్యిలు ఉ చితంగా అందించారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు, బాలింతలకు



శీమంతం కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లోని పారిశుధ్య కార్మికునకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అదికారి మండల అధికారులు, పంచాయితీ సెక్రటరీ నాని, కో–కన్వీనర్ కొత్త భాస్కర నాగ భూషణం, ప్రధాన కార్యదర్శి నేదునూరి శ్రీనుబాబు, ఆధ్యాత్మిక సెల్ కన్వీనర్ హరి శివరామక్రష్ణ, ఆదిమూలం నాగేశ్వరరావు, సిర్రా వెంకటేశ్వరరావు, గరగ వెంకటేశ్వరరావు, పొదల సుమన్, గంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులు వేస్తూ అంగన్వాడీల నిరసన



పోడూరు, జనవరి 12,ప్రభాతవార్త: పోడూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం అంగన్వాడీలు సంక్రాంతి ముగ్గులు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలకొల్లు ప్రాజెక్టు లీడర్ పీతల రాజమణి మాట్లాడుతూ కనీస వేతనం, గ్రాట్యుటీ అమలు, అద్దె బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లీడర్లు కుమారి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురం నరసన్నపాలెం గ్రామపంచాయతీలో వికాసిత భారత్ సంకల్పయాత్ర మహాసభలు.

లింగపాలెం ప్రభాతవార్త జనవరి 12.... మండల రంగాపురం గ్రామ పంచాయతీలో , నరసన్న పాలెంగ్రామ పంచాయతీలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన పథకాలను బిజెపి నాయకులు ప్రజలకు వివరించడం వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ ఒంటెద్దు యేసు వర ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా మనదేశంలో ఏ రాష్ట్రంలోనైనా హాస్పిటల్స్ లో ప్రతి మనిషి సంవత్సరానికి 5 లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా జన ఔషధ కేంద్రాల్లో ద్వారా తక్కువ రేటుకు మందులు దొరుకుతాయని పేద ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధర్ రావు మాట్లాడుతూ



ముద్ర యోజన, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీరు, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, వైద్యరంగంలో జనరిక్ మందుల షాపులు, ప్రధానమంత్రి శ్రీనిధి పథకం, వంటి 18 రకాల సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు. లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, వివిధ మండల శాఖ అధికారులు ,సచివాలయ సిబ్బంది వాలెంటరు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా భీమవరం పట్టణ అభివృద్ధి... - విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం జనవరి 12 ప్రభాతవార్త : భీమవరం పట్టణాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని త్రి టౌన్ లో రూ 4 కోట్ల 58 లక్షలతో నిర్మించిన రోడ్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లుగా భీమవరం పట్టణ అభివృద్ధికి 100 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరిగింది అన్నారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ముందుగా 29 లక్షల నిధులతో పిపీ రోడ్డు జంక్షన్ నుండి ఆర్టీసీ డిపో వరకు నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం మారుతి నగర్ నుండి ప్రకృతి ఆశ్రమం కెనాల్ బండ వరకు కోటి 30 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. 38 లక్షల నిధులతో నిర్మించిన కముజు వారి పాలెం లో సీసీ రోడ్డు , డ్రై న్ ను, కోటి 18 లక్షల నిధులతో ప్రకృతి ఆశ్రమం కెనాల్ బండ నుండి భారతీయ విద్యా భవన్ వరకు నిర్మించిన బీటీ రోడ్డును, కోటి 43 లక్షల నిధులతో పిపి రోడ్డు జంక్షన్ నుండి భారతీయ విద్యాభవన్ వరకు నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి,



ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎంఇ త్రినాధరావు, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, గాదిరాజు రామరాజు, ఏఎస్ రాజు, సాగి విజయ కృష్ణంరాజు, కట్టా రవి, చెల్లబోయిన సూర్యప్రకాష్, పేరిచర్ల సత్యనారాయణ రాజు, అల్లూరి రాజేష్ నాగవల్లి, కుప్పిలి వరం, రుద్రాక్షల శ్రీనివాస్, కామిశెట్టి అర్జున్ రావు, వాసర్ల ప్రవీణ్, గూడూరు రాధాకృష్ణ, కముజు చిన్న, శ్రీనివాస్, కొత్తల నాగబాబు, కృష్ణబాబు,మింది అప్పలమూర్తి, బొత్స ధర్మా,కైలా పాండురంగారావు, చెన్ను చంటి, నల్లం రాంబాబు, చెల్లంకి గిరి, పంపన శ్రీనివాస్, కందికట్ల ఎడ్వర్డ్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం శుభ పరిణామం



పోడూరు, జనవరి–12, ప్రభాతవార్త: విజయవాడ నడిబొడ్డు నందు ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతులు మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆవిష్కరించడం మంచి శుభపరిణామం అని రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్ర రావు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గూడు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, వైయస్సార్ చేయూత, ఆసరా ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలందరికీ రుణాలు, విద్యా ఉద్యోగ ఉపాధి ఆర్థిక రాజకీయా రంగాలలోనూ పెద్ద పీట వేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం సాధన కోసం నిరంతరము పాటుపడుతున్నారని అన్నారు. అదే విధంగా ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాధరాజు ఆచంట నియోజకవర్గంలో దళితులను పేద బడుగు బలహీన మధ్యతరగతి వర్గాలను హక్కున చేర్చుకున్న ఘనత ఆయనదే అన్నారు.

# జడ్పీలో 90 లక్షలతో చేపడుతున్న ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ పద్మశ్రీ

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లా పరిషత్ కార్యాలయంలో 90.50 లక్షల రూపాయలతో చేపట్టిన ఆధునికీకరణ పనులకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ కార్యాలయ సిబ్బందికి పని చేసే ప్రదేశంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కార్యాలయంలోని పలు విభాగాలను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. పని చేసే ప్రదేశం సౌకర్యవంతంగా ఉంటె సిబ్బంది మరింత శ్రద్ధతో, అంకితభావంతో పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం సిబ్బంది విధులు నిర్వహించే సెక్షన్లను ఆధునికరించి వారి విధులలో ఎటువంటి సమస్యలు లేకుండా చేయడానికి ఈ పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



నిడదవోలు జడ్పిటిసి సభ్యులు కొయ్యే సూర్యారావు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి కెఎస్ ఎస్.సుబ్బారావు, డిప్యూటీ సీఈవో ఎన్.నిర్మల జ్యోతి, పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీర్ కేదారేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ మూర్తి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్, జి.శ్రీధర్ రాజు, సిహెచ్ గోపాలకృష్ణ, ఏవో, సెక్షన్ సూపర్డెంట్లు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు



కామవరపు కోట, జనవరి 12, ప్రభాతవార్త.: సంక్రాంతి సంబరాల్లో భాగంగా కామవరపుకోట వాసవి క్లబ్, వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం వద్ద సంతూర్ వారి సహకారంతో శుక్రవారం ముగ్గులు పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలను ఎంపీడీవో కే శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళా మణులకు ముగ్గుల ఫోటోలు నిర్వహించడం సంతోషకర విషయం అన్నారు. ఈ ముగ్గుల పోటీలకు పరిసే ప్రాంత మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బి. మణి మొదట బహుమతి, ఏ. నవ్యశ్రి ద్వితీయ బహుమతి, కే. ప్రమీలారాణి కృత్య బహుమతులను తృతీయ బహుమతులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జయవరపు ప్రసాద్, కాకి సురేష్ కుమార్, బచ్చు ముత్యాలరావు, ఇమ్మడి వీరభద్ర స్వామి, కోరుకొండ శ్రీనివాసరావు, నంబూరు ప్రసాద్, అంజి బాబు, సత్యనారాయణ, కృష్ణమూర్తి, గుడిమెట్ల మణి, కొండూరు పద్మిని, కంభంపాటి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# డెల్టా ప్రాంతాన్నికి దిట్టుగా మెట్ట ప్రాంతంలో పందాలకు బర్లు సిద్ధం.



లింగపాలెం ప్రభాతవార్త జనవరి 10.... ప్రాంతంలో పందాలు డెల్టా ప్రాంతనికి దీటుగా మెట్ట ప్రాంతమైన లింగపాలెం మండలంలో సందర్భంగా సంక్రాంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో కోడి పందాలు నిర్వహించేందుకు పంద్యాల నిర్వాహకులు బరులు సిద్ధం చేస్తున్నారు ఇక్కడ ఇక్కడ జరిగే కోడిపందాలు ప్రధమంగా ముసుకు పందాలు లక్షల్లో ప్రారంభమై కోట్ల రూపాయలు చేతులు మారతాయి కృష్ణ ఖమ్మం జిల్లా నుండి కాకుండా దూర ప్రాంతమైన హైదరాబాదు నుంచి కూడా పెద్ద ఎత్తున పందాల రాయులు పాల్గొంటారు ఇక్కడ జరిగే పందేలలో గుండాట కోతాట పలావ్ సెంటర్లు విచ్చలవిడిగా దర్శనమిస్తాయి సంక్రాంతి పండుగ జరిగే విధంగా ఉండేది కానీ వ్యాపారంగా మారటంతో బరులు ఏర్పాటు చేసేందుకు వివిధ రకాల ఆటలు ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు తగిన మూల్యం చెల్లించుకుంటున్నారు ఒకవైపు ఒకవైపు పోలీసులు పందాలు నిర్వహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామన్నప్పటికీ కూడా నిర్వహకులు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో పందాలు నిర్వహించి తీరుతామని బర్లు సిద్ధం చేస్తున్నారు

# రాష్ట్రంలో సీఎం జగన్ ఒక విజన్‌తో ఎన్నికలకు...!

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రంలో ఒక విజన్‌తో సీఎం జగన్మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికలకు ముందుకెళు_న్నారని జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ అన్నారు. మండలంలోని గుర్వాయిగూడెంలో ఆయన విలేఖర్లతో మాట్లాడారు. చింతలపూడి నియోజకవర్గం నుంచి నియోజకవర్గానికి చిర పరిచితులైన కంభం విజయరాజును సీఎం జగన్ నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తగా ప్రకటించి, ఎమ్మెల్యేగా విజయం సాధించడానికి ఎంపిక చేశారన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజాకు సీఎం జగన్ ప్రమోషన్ ఇచ్చారని, ఆయనను అమలాపురం ఎం.పీ స్థానానికి అభ్యర్థిగా ప్రకటించారన్నారు. ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌ను సీఎం జగన్ పక్కన పెట్టలేదని, ఆ ఎంపీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలనే ఉద్దేశ్యంతో ఈ పార్లమెంట్



నియోజకవర్గంలో యాదవులు అధికంగా ఉండటంతో రాష్ట్ర మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడైన సునీల్‌కుమార్ యాదవ్‌ను ఎంపికచేశారన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కామవరపుకోట, జనవరి 12, ప్రభాతవార్త.: సంక్రాంతి సంబరాల్లో భాగంగా కామవరపుకోట మండలం గుంటుపల్లి పంచాయతీ కోదండ రామనగర్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గురు పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన మహిళలకు చింతలపూడి నియోజకవర్గ నాయకురాలు ఈళ్ల లీలా ప్రశాంతి బహుమతులను అందజేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ గుంటుపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేసిన వెంకట్రావు ఆధ్వర్యంలో హాట్ బాక్స్ లను అందజేశారు. ఈ ముగ్గుల పోటీలకు స్థానిక ఎంపిటిసి కంఠమనేని విజయలక్ష్మి న్యాయ



నిర్ణేతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, సర్పంచ్ గోరిక దాసు, పల్లి శ్రీను, కంటమనేని అంజమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురం శ్రీ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న చింతలపూడి వైసిపి ఇన్చార్జ్ కంభం విజయరావు.

లింగపాలెం ప్రభాతవార్త జనవరి 12.....తలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా ఎంపిక కాబడిన కంభం విజయ రాజు లింగపాలెం మండలం రంగాపురం లొ శ్రీ భూనీల సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా బోగోలు గ్రామంలోని నియోజవర్గ వైసిపి నాయకులు, స్థానిక వైసిపి నాయకులు ఇనుగంటి సతీష్ బాబు,రాజేష్ బాబు,దయ్యాల నవీన్ బాబు, మరియు కొంతమంది వైసిపి నాయకులు టపాస్లతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి రెండవ అన్నవరంగా పేరుగాంచిన శ్రీ భూనీల సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయ టెంపుల్ కి ర్యాలి గా బయలుదేరిన చింతలపూడి నియోజకవర్గ వైసిపి నూతన ఇన్ చార్జ్. ఈయన వెంట జగ్గవరపు జానకి రెడ్డి మండల వైఎస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు కొఠారి మోహన్రావు, ఇనుగంటి సతీష్ బాబు, ఇనుగంటి రాజేష్ బాబు,



మేడవరపు అశోక్, ఏపూరి సూరిబాబు, ఒబిళ్లనేని ప్రభా, మందడపు నరసింహారావు రావి కొండయ్య ముడిచెర్ల ఎంపిటిసి ముల్లంగి శ్రీనివాసరెడ్డి బే తి న మధు ఏపూరి సూరిబాబు రగపు సొసైటీ చైర్పర్సన్ రెడ్డిన శ్రీను తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

పెనుమంట్ర, జనవరి–12, ప్రభాతవార్త:: పెనుగొండ మండల కేంద్రంలో అంగన్వాడీల నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అంగన్వాడీ లీడర్ కే తులసి మాట్లాడుతూ తమ సమ్మె న్యాయబద్ధమైనదని, షోకాజ్ నోటీసులకు భయపడేది లేదన్నారు. తమ హక్కులు సాధనే లక్ష్యంగా చేస్తున్న సమ్మెను శతవిధాలా విచ్ఛిన్నం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు. సంక్రాంతికి అంగన్వాడీల ఇళ్లకు వచ్చిన బంధువుల



పిల్లలు కూడా సమ్మె శిబిరంలో కూర్చోవడం విశేషం. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పిడి పరమేశ్వరి, నాగలక్ష్మి, సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు పాల్గొన్నారు.

# సొసైటీ ద్వారా నిధులు పంపిణీ

పోడూరు, జనవరి 12,ప్రభాతవార్త::పోడూరు మండలం జున్నూరులో సంక్రాంతి సందర్భంగా మహిళలకు సొసైటీ బ్యాంకులో రూ. 5000/– చొప్పున చుక్కా వెంకటరమణ వినియోగపు అప్పును, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. వీరి కుటుంబానికి రూ.200.000/ – లక్షల రూపాయల చెక్ ఇన్సూరెన్స్ జనతా యాక్సిడెంట్ పాలసీ మంజూరు అయ్యింది. ఈ మొత్తాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన వైకాపా పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గూడాల శ్రీహరి గోపాలరావు (గోపి) శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ బ్యాంక్ చైర్మన్ డీటీడీసీ బాబు, గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, గ్రామ అధ్యక్షులు భూపతి రాజు సుర్పరాజు, సొసైటీ డైరెక్టర్ విజయ దేవి, వార్డ్ సభ్యులు నిర్మల కుమారి, కనకదుర్గ, రాజేశ్వరి మొదలుగు నాయకులు పాల్గొన్నారు.



# బీసీలకు ఆది నుండి అండగా ఉన్న ఏకైక పార్టీ టిడిపి :

## బిసి సదస్సులో బడేటి చంటి



ప్రభాతవార్త–ఏలూరు : బీసీలకు మొదటి నుండి అండగా ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు ఎన్టీఆర్ కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన జయహో బీసీ సదస్సులో పాల్గొన్న ఇంఛార్జ్ బడేటి చంటి మాట్లాడుతూ బీసీల అండతో గద్దెనెక్కిన సీఎం జగన్మోహన్ రెడ్డి చివరకు వారిపైనే దాడులు, అక్రమ అరెస్టులు చేయడం దారుణమన్నారు. 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, నిధులు కేటాయించకుండా బీసీలను మోసం చేశారని ఆరోపించారు. 30 పథకాలను రద్దుచేసి బీసీల ఆర్థిక స్వావలంబనను నిర్వీర్యం చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గించి వేలాదిమంది బీసీలకు రాజకీయ అవకాశాలు లేకుండా చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్యే మార్పులో కూడా బీసీలకే తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల సంక్షేమం, రాజ్యాధికారం కల్పించడంలో ఎన్టీ రామారావు, చంద్రబాబులు అగ్రతాంబూలం ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు రక్షణ చట్టం అమలు చేసి అన్ని రంగాల్లో వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని బడేటి చంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస చక్రవర్తి, ఏలూరు బీసీ సెల్ అధ్యక్షులు విరంకి త్రినాద్, మాజీ ఉడ చైర్మన్ ఉప్పాల జగదీష్ బాబు, నేరుసు గంగరాజు,19వ డివిజన్ ఇంచార్జ పైడి వెంకట్రావు, వందనాల శ్రీనివాస్, గొంగడి సాంబశివరావు, తెర్లి వెంకన్న, జంప సూర్యనారాయణ,13వ డివిజన్ ఇంచార్జ మెరుగుమాల శ్రీనివాస్, 9వ డివిజన్ ఇంచార్జ పొలిమేరశెట్టి గోపాలకృష్ణ మరియు బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్లూరులో క్రికెట్ పోటీలు ప్రారంభం



పెనుమంట్ర, జనవరి–12, ప్రభాతవార్త: ఆచంట మండలం వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిల్లే లావణ్య ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ క్రీడలు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. మానవ సంబంధాల్లో క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. పోటీలను స్నేహపూర్వక వాతావరణంలో పూర్తి చేసుకొని ప్రతి ఒక్కరూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు తాళం శ్రీనివాస్, సర్పంచ్ నేలపూడి బేబీ మరియు నిర్వాహకులు వల్లూరు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగు నింపాలి : జడ్పీ చైర్మన్ పద్మశ్రీ



ప్రభాతవార్త–ఏలూరు : సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో కె .ఎస్. ఎస్. సుబ్బారావు అధికారులు, కార్యాలయ సిబ్బందితో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంక్రాంతి సంబరాలకు ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సిబ్బంది ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలు, భోగి మంటలు, భోగి పళ్ళు గంగిరెద్దు హరిదాసు, సంక్రాంతి పిండి వంటలు,తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా దుస్తులు , బాలలచే నృ త్య రూపకాలు, జడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీప్రసాద్ తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, నేను జడ్పీ చైర్ పర్సన్ గా ఉన్న సమయంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా పరిషత్ అధికారులు సిబ్బంది సంక్రాంతి సంబరాలు నిర్వహించడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి కార్యాలయ సిబ్బంది ఐక్యతతో ప్రజలకు మరిన్ని ప్రభుత్వ సేవలు అందించే లా కృషి చేయాలని తెలిపారు. ముగ్గుల పోటీలలో, సంక్రాంతి వంటకాల్లో గెలుపొందిన వారికి చైర్పర్సన్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో కె ఎస్ ఎస్ సుబ్బారావు, సీఈవో ఎన్. నిర్మల జ్యోతి, పంచాయతీరాజ్ ఎస్ఈ కె.కెథాదేశ్వర రావు, జి శ్రీధర్ రాజు, సిహెచ్ గోపాలకృష్ణ, ఏవో, సెక్షన్ సూపర్డెంట్లు, సిబ్బంది ప్రజా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కూడార్రై



కాళ్ల జనవరి 12, (ప్రభాతవార్త): మండలంలోని కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి గోదా అమ్మవారికి తులసీదళార్చన, కూడార్రై ఉత్సవం నిర్వహించారు తిరుప్పావై సేవా కాలం వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివారికి సుమారుగా 1300 గిన్నెలతో కూడార్రై పాయసం నివేదించారు. గోత్ర నామములతో పూజ చేయించుకున్న భక్తులందరికీ పాయసంతో కూడిన గిన్నెలను అందజేశారు. శ్రీ స్వామివారిని, అమ్మవారిని విశేషంగా అలంకరించారు. దేవాలయంలో శ్రీ స్వామివారి శంకు చక్ర నామములతో కూడిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది. శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ భీమవరం చిన్నారులచే కోలాట నృత్య ప్రదర్శననిర్వహించారు . ఈ కార్యక్రమానికి యతిరాజుల ఆండాళ్ గోష్టి వారు శ్రీ గోదా అమ్మవారికి చీర, సారే సమర్పించారు. పూజా కార్యక్రమంలో భక్తులు హాజరై శ్రీ స్వామివారి పూజా కార్యక్రమాన్ని తిలకించి నీరాజనం మంత్రపుష్పములు ప్రసాదములు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి నివేదించిన కూడార్రై గురించి ప్రధాన అర్చకులు భక్తులకు వివరించారు. మొదట బియ్యాన్ని నేతిలో వేయించినట్లే అక్కడ స్నేహంతో వేయిస్తారు. భగవంతుడి కళ్యాణగుణాలు పాలవంటివి, స్వచ్ఛమైనవి. పాలు పశువుల నుండి వస్తాయి, మనం ఉపనిషత్తులని పశువులని అనుకోవచ్చు. ఈ కళ్యాణ గుణాలనే పాలలో జీవుడు ఉడకాలి. భగవంతుని సేవచేయాలనే రుచి వీడికుండాలి, తన కళ్యాణగుణాలను ఇవ్వాలని రుచి ఆయనకుండాలి. ఈ రుచి అనేది అంతటా కల్సి ఉండాలి, తియ్యదనం వలె. ఇందులో జీవుడూ భగవంతుడూ కల్సి ఉన్నారా లేదా అన్నట్లుగా కల్సి ఉంటారు. పరమపదాన్ని పోలిన ఈ పాయసమే పరమాన్నం. పరమాన్నం దీనికి ప్రతీక ఆండాళ్ దీన్నే కోరుతుంది. ధనుర్మాసంలో స్వామివారికి అమ్మవారికి ఇష్టమైన కూడార్రై పాయసాన్ని ప్రసాదంగా తయారుచేసి నివేదించారు.

## న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలి లేదా ప్రాణత్యాగనికి సిద్ధం



భీమవరం జనవరి 12 ప్రభాతవార్త :తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చని పక్షంలో ప్రాణత్యాగానికి సైతం వెనుకాడబోమని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ జాతీయ పోరాట సమితి జెఎసి నాయకులు ఎస్.ఎస్.రావు, అబ్రహాం మోడీ సర్కారును హెచ్చరించారు. జాతీయ స్థాయి పిలుపులో భాగంగా ప్రావిడెంట్ ఫండ్ పించన్ ను వెయ్యి రూపాయల నుంచి ఏడు వేల ఐదొందల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు భీమవరంలో శుక్రవారం ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయాన్ని ముట్టడించి ఎనుఫోర్సుమెంట్ ఆఫీసర్ జి.సురేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ జీవితాంతం ఆర్టీసీ కి సేవలందించామని చాలీ చాలని జీతాలతోనే గడిచిపోయిందని ఇప్పుడు ఇస్తున్న వెయ్యి రూపాయల పింఛను ఏడు వేల ఐదొందలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్లు మూడు వేల రూపాయలు ఇస్తున్నారని దాన్ని ఏడు వేల రూపాయలు పెంచమని సిపిఐ, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని వారు గుర్తుచేశారు. ఇప్పుడిస్తున్న వెయ్యి రూపాయలు వృద్ధాప్యంలో ఉన్న తమకు ఏమాత్రం సరిపోవని వారు స్పష్టం చేశారు. తమకు మెడికల్ అలవెన్సులు మంజూరు చేయాలని, ఉచిత వైద్యం అందించాలని, ఆటోమేటిక్ డిఏ వర్తింపచేయాలని నాయకులు డిమాండ్ చేశారు. పింఛన్ నగదును పెంచుతామని కేంద్ర కార్మిక శాఖా మంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని నాయకులు డిమాండ్ చేశారు. అబ్రహాం, గవర్రాజు, మాణిక్యాలరావు, భీమవరం, నర్సాపురం, తణుకు డిపోలకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులకు పాల్గొన్నారు.

### అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ
### - జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి..



జీలుగుమిల్లి, జనవరి–12, ప్రభాతవార్త: మండలంలోని తాటియాకులగూడెం అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు వెంబడి ఎలాంటి మద్యం, డబ్బు సరఫరా కాకుండా నిరంతర తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని చెక్పోపోస్ట్ ల వద్ద సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద నిరంతరం వాహనాలు క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి. చంద్రశేఖర్, ఎస్ ఈ బీ ఎస్ఐ మస్తానయ్య, చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్వా రంగ విద్యుత్ రాయితీకి దరఖాస్తు చేసుకోండి



వీరవాసరం, ప్రభాతవార్త, జనవరి 12: గతంలో విద్యుత్ రాయితీ పొందలేకపోయిన ఆక్వారైతులు ప్రభుత్వం కల్పించిన విద్యుత్ రాయితీ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీకే సుబ్బరాజు అన్నారు. స్థానిక తులసీ కన్వెన్షన్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ పది ఎకరాల లోపు ఆక్వా సాగు చేస్తున్న రైతులందరూ విద్యుత్ రాయితీ పొందేందుకు తమ వివరాల తో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న ఆక్వా రైతులు వివరాలు సాంకేతిక లోపంతో ఆక్వా చెరువుగా మ్యాపింగ్ జరగలేదని ఈ విషయాలను అప్సడ రాష్ట్ర చైర్మన్ వడ్డే రఘురాం ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్లారని దీంతో ఆయన సానుకూలంగా స్పందించి మరల రైతులు వెంటనే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చేలా ఆదేశాలు జారీ చేశారన్నారు. కావున మరలా అవకాశం ఉన్న రైతులంతా తక్షణమే విద్యుత్ రాయితీ కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దళారీలను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. అప్సడ రాష్ట్ర చైర్మన్ వడ్డే రఘురాంకు క్యాబినెట్ హోదా కల్పించడం పట్ల ఆక్వా రైతు సంఘం నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో అప్సడ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మల్ల రాంబాబు, మండల రైతు సంఘం నాయకులు నాగరాజు గోపాలకృష్ణంరాజు, యరక రాజు గోపాలకృష్ణంరాజు, భోగిరెడ్డి శ్రీనివాస రావు, గుండా నరసింహారావు, జుత్తిగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే మద్ది ధర్మకర్తల మండలి నియామకం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారిదేవస్థానానికి త్వరలోనే ధర్మకర్తల మండలి ఏర్పాటు కానున్నదని ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్రెడ్డి తెలిపారు. శ్రీమద్ది దేవాలయం వద్ద శుక్రవారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడారు. 2023 సెప్టెంబరు 16వ తేదితో పాలకవర్గం పదవీ కాలం పూర్తయిందని, ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారని, కొన్ని కారణాల వల్ల నియామకం జరగలేదని, కొద్ది రోజుల్లోనే నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటు కానున్నదని సరిత విజయభాస్కర్రెడ్డి తెలిపారు. తిరిగి తానే ధర్మకర్తల మండలి చైర్పర్సన్గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తానని తెలిపారు.

### సాంప్రదాయం..ఆరోగ్యం.. రంగవల్లులు! ఎస్ ఐ ఉడుముల లక్ష్మీనారాయణ.



వేలేరుపాడు, జనవరి 12ప్రభాత వార్త : సంక్రాంతి పండుగ సందర్భంగా ఇండ్ల ముందు రంగవల్లులతో వేసే ముగ్గులు సాంప్రదాయానికి ప్రతీకలే కాకుండా,మహిళలకు ఆరోగ్యాన్ని సైతం పెంపొందిస్తాయని వేలేరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఉడుముల లక్ష్మీనారాయణ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా వేలేరుపాడు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి,రెండవ బహుమతి, మూడోవ బహుమతి అలాగే పాల్గొన్న వారికి కూడా దాసరివెంకటకృష్ణ విద్యాసంస్థలు బహుమతులను అందించాయి. ఈ కార్యక్రమం మొదటి బహుమతి ప్రసన్న అనే మహిళ గెలుపొందారు రెండవ బహుమతి మమత గెలుపొందారు.ఈ కార్యక్రమం లో దాసరి వెంకటకృష్ణ,ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులను బహుకరించారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ లు, ఎంపిటిసి లు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు - ఎస్సై జయబాబు




కామవరపుకోట, జనవరి 12, ప్రభాత వార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలో ఎక్కడైన కోడిపందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తడికలపూడి ఎస్సై కె . జయబాబు అన్నారు. కోడి పందాలు వద్దు–సాంప్రదాయ క్రీడలు ముద్దు అనే నినాదాలతో ఎస్సై జయబాబు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తడికలపూడి కామవరపుకోట గ్రామాల్లో గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించారు. కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే ఆ నిర్వాహకులను, ఎవరి తోటల్లో నిర్వహిస్తే, నిర్వాహముకులతో పాటు ఆ యజమానులను కూడా అదుపులోకి తీసుకునటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న అంగన్వాడీల నిరసనలు



పెనుమంట్ర, జనవరి–12, ప్రభాతవార్త: మండల సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తల రిలే నిరాహారదీక్షలు శుక్రవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు పంపిన జీవో ప్రతులు మాకెందుకు నాలిక గీసికోవడానికా? అంటూ నాలిక గీసుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోడే శ్రీనివాస ప్రసాద్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్, అంగన్వాడీ సెక్టార్ నాయకులు సాయి మహాలక్ష్మి, మౌనిక, సరస్వతి తో పాటు కార్యకర్తలు శాంతి, టిఎల్డీ భవాని, భాగ్యలక్ష్మి, కళ్యాణి ఆదిలక్ష్మి, సులోచన, కుమారి , శాంత కుమారి, లక్ష్మి తో పాటు పలువురు అంగన్వాడీ కార్యకర్తల పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన సదస్సులు



పోడూరు, జనవరి–12, ప్రభాతవార్త: మండలంలోని కొమ్ముచిక్కాల, వేడంగి, వేడంగి పాలెం గ్రామాల్లో మొత్తం ఏడు పోలింగ్ స్టేషన్ లలో ఈవీఎంఎస్ పై అవగాహన సదస్సులు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె వి . కృష్ణారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె రాంబాబు, పో దూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ తులసి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, పొలిటికల్ లీడర్స్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రారంభిస్తున్న పీవీఎల్ నరసింహారాజు

కాళ్ల జనవరి 12, (ప్రభాతవార్త) : గడపగడపకు కార్యక్రమంలో ఇచ్చిన హామీలు ప్రకారం రహదారి నిర్మించడం జరిగిందని వైసిపి కన్వీనర్ పీ.వీ.ఎల్ .నరసింహారాజు అన్నారు. మండలంలోని కోపల్లె లో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధికై గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పథకం ద్వారా సుమారు 8 లక్షల రూపాయలతో ఉప్పరపేట పేటలో సిసి రోడ్ పశనల కోనేరు లో జిల్లా ప్రజా పరిషత్ నిధుల ద్వారా 5 లక్షల రూపాయలతో సిసి రోడ్ అరుంధతి పేటలో మండల ప్రజా పరిషత్ సహాయ నిధులు ద్వారా 5 లక్షల రూపాయలతో సిసి రోడ్ కోపల్లె జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ ఆవరణలో సిసి రోడ్ మొత్తం 23 లక్షల రూపాయలతో సీసీ రోడ్లను ప్రారంభోత్సవాలు చేశామన్నారు. ప్రభుత్వ సూచన ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అప్పలరాజు ఆర్థిక సహాయంతో సైకిల్ షెడ్ నిర్మించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాస్ రాజు (వాసు), ఎంపీపీ పెల్లి పి.శిరీష విశ్వనాథరాజు, దంతులూరి కోటేశ్వరరాజు, అప్పలరాజు, మంతెన రామ్ కుమార్ రాజు, బంగారు రాజు, వేగేషన్ జయరామ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శిస్తే చిన్ననాటి రోజులు గుర్తుకొస్తున్నాయి:

### ఐ. ఐ. టి. ప్రొఫెసర్ డాక్టర్ వి.ఎస్.ఎన్.రాజు




కాళ్ల జనవరి, 12 (ప్రభాతవార్త): మేమందరము ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈరోజు ఇంత మంచి స్థితిలో ఉన్నామని ఐ.ఐ.టీ.బొంబాయి ప్రొఫెసర్, కోపల్లె ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వి.ఎస్.ఎన్.రాజు అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వేంపాడు(హెచ్) ను గ్రామ ప్రముఖులు సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల లో విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. పిల్లల డాక్టర్ రామక్రిష్ణంరాజు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు వివరించారు. పుల్లంరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారన్నారు.మండల విద్యాశాఖ అధికారి2 జి.కనకరాజు మాట్లాడుతూ పాఠశాల లో వివిధ పండుగలు జరపడం ద్వారా పిల్లల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ చుట్టుపక్కల పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా చూడాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు బి. నాగ మురళీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పెద్దలు పాఠశాల అభివృద్ధి కోసం, పిల్లల అవసరాల కోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు అద్భుతమని విద్య పట్ల ఇంత చక్కని దృక్పథం ఉన్న గ్రామ పెద్దలు ఉండటం ఈ పాఠశాల అదృష్టమ న్నారు. ఉపాధ్యాయిని పి. వి. వరలక్ష్మి ప్రాథమిక స్థాయిలో టీ.ఎల్.ఎం. ద్వారా బోధన చేయడంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని రకరకాలటి.ఎల్.ఎం.ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సత్యన్నారాయణరాజు , రామరాజు, వేణురాజు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు బంగార్రాజు, జ్యోతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మన ఊరు మన ఆట కార్యక్రమం



ప్రభాతవార్త నిడమర్రు : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ , నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ బన్నీ వాసు ఆదేశాల మేరకు ''మన ఊరు -మన ఆట''కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉంగుటూరు మండలం నల్లమాడు గ్రామంలో చుట్టుపక్కల 7 గ్రామాలకి కి ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మహిళలకు ముగ్గులపోటిలు పెట్టి విజేతలకు బహుమతులు అందజేశారు.వారితో పాటు పోటీలో పాల్గొన్నవారికి కూడా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పంది రాంబాబు, నల్లమాడు ఉప సర్పంచ్ జనసేన నాయకులు ఇల్లిందల సురేష్,గౌతు రాజేష్, సత్యనారాయణ, సతీష్, గౌతు యుగంధర్,చింతయ్య,గ్రామ పెద్దలు, మహిళలు,ప్రచార కమిటీ సభ్యులు,జనసేన-తెలుగుదేశం పార్టీల నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల హక్కులను జగన్ హరించారు



ప్రభాతవార్త: నిడమర్రు (ఉంగుటూరు) ఉంగుటూరు మండలం కాగుపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ మండల.ఎస్సీ సెల్ నిరసన కార్యక్రమలో మండల అధ్యక్షుడు. నేకూరి ఆశీర్వాదం మాట్లాడుతూ ఎస్సీలకు ఎస్టీలకు పెద్ద మేనమామనని చెప్పుకుని తిరిగిన ఈ వైసీపీ పెద్దలు.ఈ అయిదు సంవత్సరాలకాలంలో ఎస్సీ ఎస్టీలకు. ఏం చేశారో శ్వేతా పత్రాన్ని విడుదల చేయాలని. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించడానికి.మీరు సమానులు కాదని ఎందుకంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ రాజ్యాంగం రాసిన వ్యక్తికీ విలువ లేకుండా రాజ్యాంగానికి.లోబడిన వ్యక్తులకు. విలువ లేకుండాప్రశ్నించిన వారిని చంపేస్తూ.వారి హక్కులు కాలరాస్తూ ఉద్యమ నాయకులను అణచివేస్తూవారికి సంకెళ్లు వేస్తూఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎస్సీ ఎస్టీ వర్గాలను హక్కుల పరంగా మానసికంగా శరీరకంగా ఆర్థిక పరంగా.రాజకీయ పరంగా.ఉద్యమ పరంగాఅన్ని విధాలుగా ఎస్సీ ఎస్టీలను అనిసివేసిన మీరు అర్హులు కాదనిమీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటినుండి.ఎస్సీ ఎస్టీలకు రావలసిన 27 సంక్షేమ పథకాలను తుంగలో తొక్కారు మరియు రాష్ట్రవ్యాప్తంగా ప్రశ్నించిన వారిని 250 మందిని వైసీపీ నాయకుల చంపేశారు. రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరిగిన ఉద్యమాలు చేసే నాయకుల్ని అన్నివేశారు వీటన్నిటికీ జగన్మోసపురెడ్డి ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని. ఇంటికి సాగనంపటానికి సిద్ధంగా ఉన్నారని ఈరోజు నుండి ఈ నిరసన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో చేస్తామని తెలుగుదేశం పార్టీ ఉంగుటూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం.పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.గంటా యువరాజుసిహెచ్ కాంతారావు.లీగల్ అడ్వైజర ఈమోషే. జి గోపిఏ వంశీ ఏ పెద్దిరాజు బి.శ్రీరాములు ఏ.సుందర్రావు కే నాగరాజు జి సత్యనారాయణ కే ప్రసాదు. కే శ్రీను. కే నాగేంద్రబాబుపి సుధీర్. ఏ బన్నీ తదితరులు.పాల్గొన్నారు

# రెండో టి20కి సిద్ధమవుతున్న టీమిండియా



## రోహిత్, కోహ్లీలతో టీమ్‌మొత్తం జోష్

**ఇండోర్:** భారత్ ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య జరిగిన మొదటి టి20లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి మంచి దూకుడు మీదున్న భారత్ రెండో టి20ని కూడా గెలిచి సిరీస్ లాగేయాలనిచూస్తోంది. సిరీస్ కైవసం కంటే జట్టుకూర్పుపైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. ఇండోర్ వేదికగా ఆదివారంజరిగే రెండో టి20 మానయచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలతకొంది. రెండో టి20లో భారత్ తుదిజట్టులో మార్పులుచేసే అవకాశం ఉంది. 14 నెలల తర్వాత రీ ఎంట్రీ ఇస్తున్న విరాట్‌కోహ్లీకోసం ఒకబ్యాటర్ తన స్థానం త్యాగంచేస్తున్నాడు. అనారోగ్యంతో టి20కి దూరం అయిన యశస్విజైస్వాల్ కోలుకుంటున్నాడు. మ్యాచ్‌సమయానికి పూర్తిఫిట్‌నెస్ సాధిస్తాడు. దీనితో శుభ్‌మన్‌గిల్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. దూకుడుగా ఆడుతూ గిల్ 12 బంతుల్లో 23 పరుగులుచేసి తొలి టి20లో పర్వాలేదనిపించినా టీమిండియా మేనేజ్‌మెంట్ లెఫ్ట్ రైట్ హ్యాండర్స్ బానయటర్లతో ఒపెనింగ్ చేయించాలనుకుంటున్నది. వ్యక్తిగత కారణాలతోజట్టుకు దూరమైన కోహ్లీ రెండోమ్యాచ్‌కు అందుబాటులోకి వస్తే తిలక్‌వర్మ పోతాడు. తొలి టి20లో యాంకర్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ అంచనాలను అందుకోలేకపోయాడు. అవకాశం సద్వినియోగంచేసుకున్న శివమ్ దూబె జితేశ్ శర్మ రింకూసింగ్ 4,5,6స్థానాల్లో కొనసాగే అవకాశం ఉంది. దీనితోసంజుశాంసన్‌కు మరోసారి ఎదురుచూపులు తప్పేలాలేవు. ఏడోస్థానంలో అక్షర్ పటేల్ కొనసాగుతాడు. ఇక అర్ష్‌దీప్, ముకేశ్‌కుమార్ ఇద్దరు పేసర్లతోనే టీమిండియా తొలిమ్యాచ్ ఆడింది. మరోపేసర్ కావాలనుకుంటే సుందర్‌పై వేటుపడుతుంది.

సుందర్‌స్థానంలో ఆవేశ్‌ఖాన్ జట్టులోకి వస్తాడు. శివమ్‌దూబే మీడియం పేస్ వేస్తుండటంతో సుందర్ జట్టులో కొనసాగే అవకాశాలు ఎకునకవ. మరోవైపు రవిబిష్ణోయ్‌స్థానంలో కుల్ దీప్ జట్టులోకి వస్తాడు. కాగా ఇండోర్‌స్టేడియం రోహిత్ శర్మకు ఎంతోఫేవరేట్. 2017లోశ్రీలంకతో జరిగిన టి20లో రోహిత్ 43 బంతులల్లో 118 పరుగులు చేసాడు. బ్యాటింగ్‌అనుకూలించే ఈ మైదానంలో ఇప్పటివరకూ మూడు ఇంటర్నేషనల్ టి20 మ్యాచ్‌లుజరిగాయి.

తొలుత బ్యాటింగ్‌చేసిన జట్టు ఒక్కసారి మాత్రమే నెగ్గింది. రెండో టి20లో రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లీ, శివమ్ దూబె, జితేశ్‌శర్మ, రింకూసింగ్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, అర్ష్‌దీప్‌సింగ్, కుల్దీప్‌యాదవ్, రవి బిష్ణోయ్, ముకేష్‌కుమార్‌ఖలు ఉంటారు.



## సీనియర్లను పక్కన పెట్టాల్సిన పనిలేదు!

### మాజీ ఆటగాడు దీప్‌దాస్‌గుప్తా

**న్యూఢిల్లీ:** ఫ్యాన్స్‌లో మంచి క్రేజీ ఇమేజ్ ఉన్న ఆటగాళ్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలను వచ్చే టి20 ప్రపంచకప్‌లో ఆడించాలన్న డిమాండ్ పెరుగుతోంది. బిసిసిఐకూడా అందుకు తగినట్లే టి20 సిరీస్‌కు వీరిని ఎంపికచేసింది. తొలిమ్యాచ్‌లో రోహిత్‌కు పెద్ద ఛాన్స్‌రాలేదు. విరాట్ ఈమ్యాచ్‌కే దూరం అయింది. సిరీస్ తర్వాత ఇంగ్లండ్‌తోటెస్టుసిరీస్,ఐపిఎల్‌లో భారత ఆటగాళ్లు ఆడతారు. మెగా టోర్నీలో పెద్దగా రాణించకపోయినా సీనియర్లను పక్కనపెట్టాల్సిన అవసరం లేదని భారత మాజీ ఆటగాడు మాజీ సెలక్టర్ దీప్‌దాస్‌గుప్తా వ్యాఖ్యానించారు. విరాట్‌రోహిత్ భవిష్యత్తుకు ఐపిఎల్ దిక్సూచీ కెఆదన్నారు. రోహిత్‌శర్మ ఈసారి జట్టును నడిపిస్తాడో లేదో కూడా తెలియదు. పొట్టికప్‌ముందు ఇదేచివరి భారీలీగ్ ఇప్పటికే ప్రపంచకప్ జట్టు ఎంపిక 95శాతం పూర్తి అయి ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పాడు. అలాగే ఫైనల్ ఎలెవెన్ ఏంటనేదీ తేలిపోయి ఉంటుంది. కెప్టెన్సీలోనూ రోహిత్‌ను కాదని మరొకరివైపుచూసే ఛాన్స్ తక్కువేనన్నాడు. వెస్టిండీస్ అమెరికా పిచ్‌లు బ్యాటింగ్‌కు సహకరించవని ఒక్కోసారి 160-170 పరుగులు చేయడమే కష్టం అవుతుందన్నాడు. అందుకే జట్టులోయువకులతోపాటు అనుభవజ్ఞులు అవసరమని గత వన్డేప్రపంచకప్ తర్వాత టీమిండియా తనపంథానే మార్చేసిందన్నాడు. యశస్వి, రింకూసింగ్, తిలక్‌వర్మ వంటి యువతకు ఎక్కువ ఛాన్స్‌లిచినచందన్నాడు. ఇపుడు రోహిత్,విరాట్‌ను జట్టులోకి తీసుకుందని, విండీస్ పిచ్‌లపై వీరిద్దరూ చాలా మ్యాచ్‌లు ఆడారన్నాడు. ఆ అనుభవం తప్పకుండాపనికొస్తుందని దీపాదాస్ అన్నాడు. ఇప్పటికే టి20ల్లోకి రోహిత్,కోహ్లీలను తీసుకోవడం పెద్ద ఆశ్చర్యం ఏమీలేదని దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజం ఎబిడివిలియర్స్ అన్నాడు. సీనియర్ల ఎంపిక మంచి నిర్ణయమని, వారి అనుభవంతో జట్టులోసమతూకం తెస్తారని ఏబీడీ అన్నాడు.



## స్టేడియంలోకి హెలికాప్టర్‌లో వార్నర్

**పెర్త్(ఆస్ట్రేలియా):** టెస్టులకు, వన్డేలకు గుడ్‌బై చెప్పిన ఆసీస్ స్టార్‌ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఫ్రాంచైజీ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్స్ తరపున ఈ సీజన్‌లో తొలిమ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌కోసం వార్నర్ హెలికాప్టర్‌లో సిడ్నీ స్టేడియానికి వచ్చాడు. హెలికాప్టర్‌లో ఎంట్రీ ఇచ్చే సమయానికి స్టేడియంలో భారీ సౌండ్‌తో మ్యూజిక్ వినిపించారు. కూల్‌గా హెలికాప్టర్ దిగిన తర్వాత వార్నర్ తన అభిమానులను విష్‌చేసాడు. బాలివుడ్ హీరో తరహా స్టేడియంలోకిఎంట్రీ ఇవ్వడాన్ని ఫ్యాన్స్‌కు ఎంతో నచ్చింది. ఐపిఎల్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఆడుతున్న వార్నర్ గతంలో సన్‌రైజర్స్ తరపున ఆడాడు. 2016లో సన్‌రైజర్స్‌కు టైటిల్ అందించిన వార్నర్ తర్వాత మేనేజ్‌మెంట్‌తో విభేదాలకారణంగా జట్టుకు దూరం అయ్యాడు. టాలివుడ్‌సాంగ్స్‌కు డ్యాన్సులుచేస్తూ వార్నర్ తెలుగు అభిమానులకు దగ్గరయ్యాడు. సిడ్నీ స్టేడియంలో సిడ్నీథండర్‌తరపున వార్నర్ రీఎంట్రీ ఇస్తుంటే మరోవైపు సిడ్నీ సిక్సర్స్ తరపున ఆసీస్ స్టార్ ప్లేయర్ స్టీవ్‌స్మిత్‌పునరాగమనంచేసాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన సిడ్నీ సిక్సర్స్ ఏడు వికెట్లుకోల్పోయి 151 పరుగులుచేసింది. స్టీవ్‌స్మిత్ తొలిబంతికే డకౌట్ అయ్యాడు. సిడ్నీ సిక్సర్స్ జట్టులో ఫిలిప్ 47, సిల్క్ 35, విన్స్ 27 పరుగులుచేసారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. సిడ్నీథండర్స్ బౌలర్లలో ఆండ్రూ, సంఘా చెరో రెండు వికెట్లు, డేనియల్ శామ్స్, టోబీ తలో వికెట్‌తీసారు.

## రంజీ ఆడినతర్వాతే
# టీమిండియాలోకి..
### చిక్కుల్లో పడిన ఇషాన్ కిషన్



**ముంబయి:** మానసిక ఒత్తిళ్లతో జట్టుకు దూరం అయిన యువ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ చిక్కుల్లో పడ్డాడు. వన్డేప్రపంచకప్ అనంతరం విశ్రాంతి కావాలని బిసిసిఐని కోరిన ఇషాన్‌కు దక్షిణాఫ్రికా పర్యటనలో అనుమతి లభించింది. ఆ తర్వాత ఇషాన్ దుబాయ్ పార్టీలోకనిపించడం చర్చకు వచ్చింది. బిసిసిఐ అనుమతిలేకుండా కౌన్‌బనేగా కరోడ్‌పతి టివిషోలో పాల్గొనడంతో బోర్డు సీరియస్ అయింది. ఈకారణాలతోనే ఆఫ్ఘన్‌తో టి20 సిరీస్‌కు ఇషాన్‌కిషన్‌ను ఎంపికచేయలేదు. అయితే సిరీస్ ప్రారంభానికి ముందు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఇషాన్‌పై వచ్చిన వార్తలను ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ కొట్టిపారేసాడు. ఇషాన్ దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటి టీమిండియాలోకి రావాల్సి ఉంటుందని ద్రవిడ్ స్పష్టంచేసాడు. అందుకే ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు ఎంపికచేయలేదన్నాడు. దీనితో ప్రస్తుతం రంజీట్రోఫీలో ఇషాన్ తనజట్టు జార్ఖండ్ తరపునఆడి తిరిగి టీమిండియాలోకి వస్తాడని భావించారు. కానీ ఇషాన్ ఇప్పటివరకూ తమ బోర్డునే సంప్రదించలేదని జార్ఖండ్ రాష్ట్రక్రికెట్ తెలిపింది. ఇషాన్ అందుబాటులో ఉంటాడని మాకేంచెప్పలేదు. కానీ ఆతడు అందుబాటులో ఉంటానని తెలియచేస్తే తుది జట్టులో చోటుకల్పిస్తాం అని రాష్ట్ర క్రికెట్‌బోర్డు కార్యదర్శి చక్రవర్తి చెప్పాడు. అయితే ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌కోసం ఆతడిపేరును కూడా బిసిసిఐ పరిశీ లించింది. దీనితో వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్‌లపేర్లుచూస్తోంది. కానీ ఇషాన్ భిన్నంగా ఆలోచిస్తూ కెరీర్‌కు చిక్కులు తెచ్చుకుంటున్నాడు. ఇషాన్ ముంబయి ఇండి యన్స్ కొత్తకెప్టెన్ హార్దిక్ పాండ్యతోకలతిసి వదోదరలో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేసాడని వార్తలువస్తున్నాయి.

## ఆస్ట్రేలియా ఓపెన్‌కు సుమిత్ నగాల్



**సిడ్నీ:** భారత్ టెన్నిస్ స్టార్‌సుమిత్ నగాల్ కొత్త ఏడాదిలో చెలరేగాడు. ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీ మెయిన్‌డ్రాకు అర్హత సాధించాడు. శుక్రవారం జరిగిన క్వాలిఫయింగ్ మూడోరౌండ్‌లో స్లోవేకియాకు చెందిన అలెక్స్ మొల్మాన్‌పై నగాల్ అలవోకగా గెలుపొందాడు. వరుస సెట్లలోజోరు కొనసాగించిననగాల్ 6-4,6-4తో అలెక్స్‌ను మట్టికరిపించాడు. దాంతో ఆసీస్ ఓపెన్ బెర్త్ దక్కించుకున్నాడు. తొలిరౌండ్‌లో నగాల్ ప్రపంచ నంబర్31 ర్యాంకర్ అలెగ్జాండర్ బబ్లిక్‌ను ఢీకొడుతున్నాడు. 2021 తర్వాత సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్‌లో భారత ఆటగాడికి ఛాన్స్ రావడం ఇది రెండో మెయిన్‌డ్రా అనే చెప్పాలి. మెగా టోర్నీల్లో నగాల్‌కు మంచి రికారునడ ఉంది. 2021 యుఎస్ ఓపెన్ ఓపెనింగ్ రౌండ్‌లో ఆతడు లిథువేనియాకు చెందిన రికార్డస్ బెరంకిస్‌ను చిత్తుచేసాడు. అంతేకాదు ఆ తర్వాత పోరులో మాజీవరల్డ్ నంబర్‌వన్ రోజర్ ఫెదరర్‌కు నగల్ చుక్కలు చూపించాడు. సులువుగా ముగుస్తుందనుకున్న మానయచ్‌ను ఏకంగా నాలుగుసెట్లవరకూ తీసుకెళ్లి భేష్ అనిపించాడు. అయితే ఫెదరర్ ధాటికి నిలవలేక ఓటమిపాలయ్యాడు.

# 11% తగ్గిన విప్రో నికరలాభాలు!

**బెంగళూరు, జనవరి 12:** ఐటి మేజర్ కంపెనీ విప్రో తన త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. మూడో త్రైమాసికంలో కంపెనీ నికరలాభాలు 11శాతం తగ్గాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో 3052.9 కోట్లు వచ్చిన లాభాలు ఈ ఏడాది 2694.2 కోట్లకు పడిపోయాయి. నికరలాభం కూడా ముందు త్రైమాసికంలో 2646.3 కోట్ల వరకూ ఉన్నాయి. సీజనల్‌గా చూస్తే కొంత సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. కంపెనీకి వచ్చిన భారీ డీల్స్ వార్షిక పద్ధతిలో 20శాతం వృద్ధిని నమోదు చేసాయి. కంపెనీ సిఇఒ థియరీ డెలాపోర్టే మాట్లాడుతూ కంపెనీ రాబడులు కూడా 22,205.1 కోట్లుగా ఉన్నాయని, అంతకుముందు ఏడాది 23,290 కోట్లతో పోలిస్తే కొంత తగ్గినా భారీ డీల్స్ కంపెనీకి మేలుచేసినట్లు తెలిపారు. అంతకుముందు త్రైమాసికంలో 22,515.9 కోట్ల వరకూ ఉన్నాయి. కంపెనీ ఐటి రాబడులు 1.1శాతం క్షీణించాయి. 22,151 కోట్ల వరకూ ఉన్నట్లు తేలింది. లాభాలకు ముందున్న మార్జిన్ ఐటి బిజినెస్‌లో అంతకుముందు త్రైమాసికంలో 16.1 శాతం ఉంటే ఇపుడు 16శాతంగా నమోదయింది. క్రమానుగతంగా చూస్తే స్థిరమైన కరెన్సీ పరంగా చూస్తే మైనస్ 1.5శాతం నుంచి 0.5శాతంగా ఉంది. కంపెనీ ఐటి సేవల రాబడులు 2615 మిలియన్ డాలర్ల నుంచి 2669 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని అంచనా వేసారు. నాలుగో త్రైమాసికంలో మరింతగా రాబడులుపెరిగే అవకాశం ఉందని సిఇఒ తెలిపారు. ఇక విప్రోలో ఉద్యోగుల మార్పిడి పది త్రైమాసికాల కనిష్టస్థాయిలో ఉంది. 12.3శాతంమాత్రమేనని సిఇఒ వెల్లడించారు. కంపెనీ ప్రతీవాటాకు ఒక రూపాయి డివిడెండ్ ప్రకటించింది. వచ్చేనెల పదవ తేదీనుంచి డివిడెండ్ పంపిణీ చేస్తామని స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. కంపెనీ షేర్లు నాలుగుశాతం పెరిగాయి. బిఎస్ఇలో విప్రో షేర్లు 466.10 వద్ద ముగిసాయి.




## పన్ను రాబడులతో ఖజానా కళకళ

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర ప్రభుత్వం ఆదాయ వనరులు పెంచుకోనేందుకు ప్రత్యక్ష, పరోక్ష పన్నులపై ఆధారపడుతోంది. దేశంలో వస్తు సేవల పన్ను (జిఎస్టి) వసూళ్లు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి. రాబడిలో వృద్ధి ఆశాజనకంగా ఉంది. సగటున నెలకు సుమారు రూ.1.5 లక్షల కోట్లకుపైనే ఖజానాకు జమ అవుతోంది. ప్రపంచమంతా అధిక ద్రవ్యోల్బణం, అనిశ్చితి భయాలు కొనసాగుతున్న తరుణంలో భారత్ వంటి పెద్ద దేశాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో పన్ను వసూళ్లు ఆసక్తిగా మారాయి. పరోక్ష పన్నులతో పాటు నేరుగా ప్రజల సంపాదనపై వేసే ప్రత్యక్ష పన్ను వసూళ్లు గణనీయంగా పెరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రత్యక్ష పన్నుల వసూళ్లలో 19.41 శాతం వృద్ధి నమోదైందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.14.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు జరిగాయని తెలిపింది. జనవరి 10 నాటికి ప్రత్యక్ష పన్ను వసూళ్ల స్థిరమైన వృద్ధిరేటు కొనసాగిస్తున్నాయని సిబిడిటి ఒక ప్రకటనలో తెలిపింది.




ప్రత్యక్ష పన్ను వసూళ్లు 2023-24 బడ్జెట్ అంచనాల్లో 80.61 శాతం వృద్ధి చెందినట్లు కేంద్రం పేర్కొంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూపేణా రూ.18.23 లక్షలు వసూలు చేయాలని బడ్జెట్ అంచనాల్లో గతేడాది ఫిబ్రవరి ఒకటో తేదీన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇది 2022-23 సంవత్సరం రూ.16.61 లక్షల కోట్లతో పోలిస్తే 9.75 శాతం ఎక్కువ. ఇక గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 జనవరి 10 వరకు ఐటి రీఫండ్స్ 2.48 లక్షల కోట్ల రూపాయలుగా ఉండనున్నాయి. స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 17.18 లక్షల కోట్ల రూపాయలు కాగా, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 16.77 శాతం ఎక్కువ. స్థూల కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 8.32శాతం, వ్యక్తిగత పన్ను ఆదాయం వసూళ్లు 26.11 శాతం పెరిగాయి. రీఫండ్స్ సర్దుబాటు తర్వాత స్థూల కార్పొరేట్ టాక్స్ వసూళ్లలో నికర వృద్ధిరేటు 12.37 శాతం, వ్యక్తిగతపన్ను ఆదాయం వసూళ్లలో 27.26శాతంగా నమోదైనట్లు తెలిసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 847 పాయింట్లు పెరిగి 72,568 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 247 పాయింట్లు పెరిగి 21,894 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టిసిఎస్, ఎస్‌బిఐఎన్, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, ఇండస్‌ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, టైటాన్, రిలయన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూని లీవర్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



**డాలరు వర్సెస్ రూపాయి 83.05**

డాలరుతో రూపాయి మారకం విలువలు నాలుగు పైసలు క్షీణించాయి. దీనితో డాలరుకు రూపాయి 83.05గా చెలామణి అయింది. శుక్రవారం విదేశీ ఇన్వెస్టర్లు ముడి చమురు ధరలు పెరగడంతో తమ ఫండ్స్ పెట్టుబడులు విత్‌డ్రాకే ఎక్కువ ఆసక్తి చూపించారు. డాలరు క్షీణించడంతో ఈక్విటీ మార్కెట్లు ఇటీవల పెరిగాయి. అయితే అమెరికా ద్రవ్యోల్బణం గణాంకాలతో మళ్లీ పుంజుకుంది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉందనడంతో మళ్లీ పెట్టుబడులన్నీ వెనక్కుపోయాయి. దీనితో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.5గా చెలామణి అయ్యాయి. మార్కెట్ ఆరంభంలో 83.08గా నడిచింది. చివరకు 83.10గా ముగిసింది. ఆ తర్వాత 83.05గా కూడా డాలరు మారకం నడిచింది. అంతకుముందు ముగింపు నాటి కరెన్సీ కంటే నాలుగు పైసలు క్షీణించింది. దేశీయ కరెన్సీ మార్కెట్లలో చివరకు రెండు పైసలు క్షీణించి 83.01గా గురువారం ముగిసింది. వరుసగా ఏడోరోజు ఇలా జరిగింది. జనవరి 2వ తేదీ డాలరుకు రూపాయి మారకం విలువలు 83.82గా నడిచాయి. మొత్తంగాచూస్తే 31 పైసలు పతనం అయిందని తెలుస్తోంది.

## లాభాల జోరుతో టిసిఎస్ ప్రత్యేక డివిడెండ్!

**ముంబయి, జనవరి 12:** ఐటి సేవల దిగ్గజం టిసిఎస్ స్టాక్ మార్కెట్లలో అంచనాలకు మించి పరుగులు తీసింది. టిసిఎస్ షేర్లు 4.25శాతం చొప్పున బిఎస్ఇలో పెరిగాయి. ఇంట్రాడేలో 3897 రూపాయలుగా నడిచింది. 52 వారాల గరిష్టస్థాయి నుంచి స్వల్పంగా తగ్గినా మరింతగా దూకుడుతో ఉన్నట్లు మోతీలాల్ ఓస్వాల్, ఎలారా కేపిటల్ సంస్థలు విశ్లేషించాయి. అంతేకాకుండా 14 నుంచి 19శాతం వరకూ కూడా పెరిగే ఛాన్స్ ఉందని, టార్గెట్ ఒకదశలో 4250 నుంచి 4430 వరకూ వెళుతుందని చెపుతున్నారు. టిసిఎస్ మార్కెట్లలో 3890.5 చొప్పున నడిచింది. ఒకదశలో 153.85 రూపాయలు పెరిగింది. టిసిఎస్ దేశంలోని ఐటి రంగంలో అతిపెద్ద ఐటి కంపెనీగా నిలిచింది. మార్కెట్ విలువలు కూడా 14,23,206.33 కోట్లుగా ఉంది. ప్రస్తుతం స్టాక్ 3928.95గా మార్కెట్లలో నడిచింది. టిసిఎస్ మూడో త్రైమాసికంలో 11,058 కోట్ల నికరాలాభం ఆర్జించింది. వార్షిక పద్ధతిలో చూస్తే 1.95శాతంగా ఉంది. త్రైమాసికం వారీగా చూస్తే మాత్రం 2.5 శాతం క్షీణించింది. ఇక సమిష్టి రాబడులు 60,583 కోట్లుగా ఉన్నాయి. 4.04శాతం వార్షిక పద్ధతిన వృద్ధి నమోదు చేసింది. త్రైమాసికం వారీగా అయితే 1.49శాతం వృద్ధితో ఉంది. నిర్వహణ మార్జిన్ 50 బేసిస్ పాయింట్లు పెరిగి 25శాతంగా ఈ త్రైమాసికంలో నమోదు చేసింది. టిసిఎస్ ఆర్డర్ బుక్ 8.1 బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. అలాగే టాటా స్టాక్ పెరగడంతో వాటాదారులకు డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ ప్రతి వాటాకు 27 రూపాయలు డివిడెండ్ ప్రకటించింది. ఫిబ్రవరి మొదటివారంలో చెల్లిస్తామని ఎక్ఛేంజీలకు తెలిపింది. టాటా డివిడెండ్ చెల్లింపులు వాటాకు 9 రూపాయలు, తాత్కాలిక డివిడెండ్ 18 రూపాయలు ప్రత్యేక డివిడెండ్‌గా ఇస్తున్నట్లు తెలిపింది. గత జనవరి 19వ తేదీ టిసిఎస్ డివిడెండ్ ప్రకటించింది. వరుసగా మూడోసారి డివిడెండ్ చెల్లిస్తున్నట్లు తెలిపింది. ఇపుడు వాటాదారులు డివిడెండ్ రూపంలో 27 రూపాయలుగా అందుకుంటారు. ప్రత్యేక డివిడెండ్ ఫిబ్రవరి ఐదు నుంచి ప్రారంభం అవుతుంది.




# వాణిజ్యం

## ఎల్ఐసికి ఆదాయపు పన్ను షాక్..

**ముంబై, జనవరి 12:** ముంబైలోని ఆదాయపు పన్ను అసిస్టెంట్ కమిషనర్ రూ.3,529 కోట్ల మొత్తంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాపై రెండు పన్ను నోటీసులు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ముంబైలోని కమిషనర్‌కి పన్ను నోటీసులకు వ్యతిరేకంగా అప్పీల్ దాఖలు చేస్తామని బీమా సంస్థ తెలిపింది. ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో ఈ ఆర్డర్‌ల కారణంగా కార్పొరేషన్ ఆర్థిక, కార్యకలాపాలు లేదా ఇతర కార్యకలాపాలపై ఎటువంటి భౌతిక ప్రభావం ఉండదని బీమా సంస్థ స్పష్టం చేసింది. అసెస్‌మెంట్ సంవత్సరాల 2012-13, 2013-14, 2014-15, 2016-17, 2017-18, 2018-19, 2019-20 అసెస్‌మెంట్ సంవత్సరాలకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ రూ.25,464.46 కోట్ల వాపసు కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని బీమా సంస్థ తెలిపింది. అసెస్‌మెంట్‌లో చేసిన మధ్యంతర బోనస్ కారణంగా మిగులు వినియోగాన్ని పరిశీలించాలని చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని మదింపు అధికారిని ఆదేశించిందని ఎల్ఐసి పేర్కొంది. పునఃపరిశీలనపై, మదింపు అధికారి దానిని అనుమతించలేదు. రూ.1,395.08 కోట్లకు డిమాండ్ నోటీసును జారీచేశారు. శుక్రవారం ప్రీ-ఓపెనింగ్ ట్రేడింగ్‌లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షేర్లు 0.42 శాతం కోతలతో ట్రేడవుతున్నాయి.

## బైజూస్ విలువ ఒక బిలియన్ డాలర్లే..

**బెంగళూరు, జనవరి 12:** దేశీయ ఎడ్‌టెక్ కంపెనీ బైజూస్ విలువను ఆస్తుల నిర్వహణలో అంతర్జాతీయ అగ్రగామి సంస్థ బ్లాక్‌రాక్ గణనీయంగా తగ్గించి ఒక బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో తమకున్న వాటాలను లెక్కగడుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు 'టెక్‌క్రంచ్' అనే వెబ్ సైట్ పేర్కొంది. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్ కుదించడం ఇది తొలిసారేమీ కాదు. గత యేడాది మార్చి త్రైమాసికంలో సంస్థ విలువను 8.4 బిలియన్ డాలర్లకు కుదిస్తున్నట్లు అమెరికా ఎస్ఇసికి ఇచ్చిన ఫైలింగ్‌లో పేర్కొంది. అంతకుముందు 2022 డిసెంబర్‌లో 11.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. బైజూస్ ఒక్కో షేరు విలువను బ్లాక్‌రాక్ 2022 ఏప్రిల్‌లో 4,660 డాలర్లుగా అంచనా వేసింది. అదే యేడాది డిసెంబర్ నాటికి దాన్ని 2,400 డాలర్లకు తాజాగా 210 డాలర్లకు కుదించింది. ఈ విషయంపై ఇప్పటి వరకు బ్లాక్‌రాక్‌గానీ, బైజూస్‌గానీ స్పందించలేదు. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్‌తో పాటు ఇతర ప్రముఖ సంస్థలు కూడా తగ్గిస్తూ వస్తున్నాయి. 2023 నవంబర్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన 'ప్రోసస్ ఎన్‌వి' ఈ ఎడ్‌టెక్ సంస్థ విలువను మూడు బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో ఈ కంపెనీకి 9.7 శాతం వాటాలున్నాయి. అంతకు ముందు అమెరికాకు చెందిన బారన్ కేపిటల్ కూడా కంపెనీ విలువను 2023 జూన్ నాటికి 11.7బిలియన్‌డాలర్లుగా పేర్కొంది. బైజూస్ 2022మార్చిలో 800 మిలియన్ డాలర్లు సమీకరించింది. ఆ సమయంలో కంపెనీ విలువను 22 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. దీంతో ఇది దేశంలోనే అత్యంత విలువైన స్టార్టప్‌గా నిలిచింది.

## ప్యాసింజర్ కార్ల జోరు

**ముంబై, జనవరి 12:** దేశీయ ప్యాసింజర్ వెహికల్ అమ్మకాలు డిసెంబరు 2023లో 4శాతం పెరిగి 2,86,390 యూనిట్లకు చేరుకున్నాయని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) నివేదిక పేర్కొంది. ఇంతకుముందు డిసెంబరు 2022లో అమ్మకాలు 2,75,352 యూనిట్లుగా నమోదయ్యాయి. నివేదిక ప్రకారం, టూవీలర్ అమ్మకాలు డిసెంబరు 2023లో 12,11,966గా ఉండగా, గత యేడాది ఇదే నెలలో 10,45,052 యూనిట్లుగా ఉన్నాయి. మొత్తం టూవీలర్ అమ్మకాలు 16శాతం పెరగడం విశేషం. అదే త్రీవీలర్ అమ్మకాలు 2022 డిసెంబర్‌లో 38,693 యూనిట్లతో పోలిస్తే 2023 చివరి నెలలో 50,537 యూనిట్లుగా ఉన్నాయి. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్(ఫాడా) డేటా ప్రకారం, ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు డిసెంబర్ నెలలో సంవత్సరానికి 21 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ముఖ్యంగా టూ వీలర్ అమ్మకాలు 28 శాతం, త్రీ వీలర్ అమ్మకాలు 36 శాతం, ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 3శాతం వృద్ధి చెందాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.